
# కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 28, మే 2026 | 16 పేజీలు




## కలిసి పనిచేస్తే
# అభివృద్ధి సాధ్యం..

చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం
త్వరలోనే కరీంనగర్ జగిత్యాల హైవే
విస్తరణ పనులకు శ్రీకారం
ఏడేండ్లలో కరీంనగర్ పార్లమెంట్ కు
రూ.20 వేల కోట్లు
రోడ్ల నిర్మాణానికే రూ.6 వేల కోట్ల
రవాణా సౌకర్యాలు బాగుంటేనే అభివృద్ధి సాధ్యం
చొప్పదండి మండలం ఆర్నకొండలో
కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి

2లో

చొప్పదండి, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం అర్నకొండలో 50 కోట్ల రూపాయల తో ఆర్నకొండ మల్యాల డబుల్ రోడ్డు విస్తరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శ్రీకారం చుట్టారు. కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా సాధ్యమో చొప్పదండి నియోజకవర్గమే నిదర్శనం. రాజకీయాలను పక్కనపెట్టి నమ్మి ఓట్లేసిన ప్రజల కోసం కలిసి పనిచేయడంవల్ల చొప్పదండికి పెద్ద ఎత్తున నిధులు వస్తున్నాయి. అభిౖవృద్ది పనులు కొనసాగుతున్నాయి.



2లో

## సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే
# రాజీనామా చేసి మళ్లీ గెలువు

రైతును ఏడిపించిన రేవంత్‌కు కేసీఆర్ పట్టిన గతే పడుతుంది
బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, బిజెఎల్‌పి లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
ప్రభుత్వం దొంగ లెక్కలు చెబుతుందని తీవ్ర ఆగ్రహం
డ్రామాలు ఆపి... బేషరతుగా ధాన్యం కొనండి
రైతుల చివరి గింజ కొనేంతవరకు బీజేపీ పక్షాన పోరాడుతాం
పెద్దపల్లి మార్కెట్ యార్డులో రైతు గోస బీజేపీ భరోసా
ధాన్యం కుప్పలను పరిశీలించి కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక

పెద్దపల్లి, ప్రభాతవార్త: సీఎం రేవంత్ రెడ్డి దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలువు అని బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, బిజెఎల్‌పి లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, సవాల్ విసిరారు. బుధవారం రైతు గోస బీజేపీ భరోసా యాత్ర 3వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా పెద్దపల్లి మార్కెట్ యార్డును బిజెపి ప్రజాప్రతినిధుల బృందం ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు రాకేష్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, రామారావు పటేల్, ఎమ్మెల్సీలు మల్క కొంరయ్య, అంజి రెడ్డి, స్థానిక బీజేపీ నేతలు పెద్ద సంఖ్యలో సందర్శించారు. అక్కడ కుప్పలుగా పేరుకుపోయిన ధాన్యాన్ని, వడ్లు, మక్కలను పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడి కొనుగోళ్లలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ప్రారంభానికి ముందే క్రాక్..

2లో

ఆరు నెలలకే ప్రమాద ఘంటికలు మోగిస్తున్న ఉప్పల్ బ్రిడ్జి..



కమలాపూర్: ప్రభాతవార్త : కోట్లాది రూపాయల ప్రజాధనం, సంవత్సరాల నిరీక్షణ... చివరికి ఫలితం మాత్రం శూన్యం. హనుమకొండ జిల్లా కమలా పూర్ మండలం ఉప్పల్ వద్ద రూ.100 కోట్ల వ్యయంతో నిర్మించిన రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి వాహనాల రాకపోకలు ప్రారంభమైన ఆరు నెలల్లోనే పగుళ్లు ఇస్తూ ప్రమాదకరంగా మారింది.




# అండర్ బ్రిడ్జి పనులు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద బైపాస్ రహదారులను గ్రామ ప్రజలకు ఇబ్బందులు లేకుండా కొమిర నుండి వచ్చే ప్రజలకు అలాగే స్టేషన్ నుండి వచ్చే ప్రజలకు మరియు పోత్కపల్లి నుండి వచ్చే ప్రజలకు అండర్ బ్రిడ్జి ప్రక్కనుండి ఓదెలకు రోడ్ సౌకర్యం ఉండేవిధంగా గతంలో నే రైల్వే అధికారులతో గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడారు ఈ రోజు కూడా రైల్వే ఏడియన్ శ్రీవాస్తవ ఎల్ వోడబ్ల్యూ లోకేష్ కుమార్ వస్తారని గ్రామపంచాయతీకి ముందస్తు సమాచారం ఇవ్వడంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అండర్ బ్రిడ్జి తో పాటు ప్రక్కనుండి ఓదెలకు రోడ్ సౌకర్యం కూడా ఉంటుందని ఈ విషయం లో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఓదెల సర్పంచ్ సతీష్ రైల్వే అధికారులతో ప్రతిక్షణం మాట్లాడుతూ గతంలో లాగా అండర్ బ్రిడ్జి లో నీరు నిల్వ ఉండకూడదు అండర్ బ్రిడ్జి ప్రక్కనుండి ఓదెల గ్రామానికి కనెక్టివిటీ రోడ్లు ఉండాలని చెప్పారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ రైల్వే అధికారులతో నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అండర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రక్కనుండి రోడ్ సౌకర్యం ఉండాలని మొదటి నుండే



సూచనలు చేశామని ప్రక్కన రోడ్ సౌకర్యం లేకపోతే ఈ బ్రిడ్జి అవసరం లేదని అధికారులకు సూచించారు రైల్వే అధికారులు కూడా బ్రిడ్జి తో పాటు ప్రక్కన రోడ్ సౌకర్యం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ కార్యదర్శి వెంకట లక్ష్మణ్ ఏడియన్ శ్రీవాస్తవ ఎల్ ఓ డబ్లు లోకేష్ కుమార్ ఇంచార్జీ చారి వార్డ్ సభ్యులు గొర్ల శ్రీనివాస్,కొండ్ర లక్ష్మణ్,రాపెల్లి రాజయ్య సింగిల్ విండో డైరెక్టర్ చింతం స్వామి, గోపతి ప్రవీణ్, బుద్దే రవి, పెండం ఓదెలు, మాటేటి సతీష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై కేసు నమోదు దుర్మార్గం

**చట్టబద్ధ పోరాటాలే మా లక్ష్యం:టీబీజీకేఎస్**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను అడ్డుకుంటామన్న నాయకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌పై అక్రమ కేసు నమోదు చేయడాన్ని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు తీవ్రంగా ఖండించారు. గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఆచరణలో చూపించిన చరిత్ర గులాబీ దళానిదేనని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, అహింసా మార్గంలో పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని గుర్తుచేశారు. ఉద్యమ కాలంలో ఎన్నో నిర్బంధాలు ఎదురైనా బీఆర్ఎస్ మరియు దాని అనుబంధ సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతులకే కట్టుబడి ఉన్నాయని తెలిపారు. బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి హింసను ప్రేరేపించేలా సోషల్ మీడియా, కొన్ని మాధ్యమాల్లో ప్రచారం చేయడం దురుద్దేశపూరిత చర్య అని మండిపడ్డారు.ప్రజా ఉద్యమాలను బెదిరింపులతో అణగదొక్కలేరని, బాల్క



సుమన్‌కు మద్దతుగా టీబీజీకేఎస్ అన్ని స్థాయిల్లో పోరాటాలకు సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపించి భారీ అవినీతి జరిగిందని విమర్శించారు.ఈ సందర్భంగా టీబీజీకేఎస్ కేంద్ర అధికార ప్రతినిధి పర్లపల్లి రవి మాట్లాడుతూ బొగ్గు నిల్వలపై యాజమాన్యం ప్రకటించిన గణాంకాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తామని తెలిపారు. నిల్వలు వాస్తవమైతే తనిఖీలకు అడ్డంకులు కల్పించవద్దని యాజమాన్యాన్ని కోరారు.ఆర్. జీవన్, వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కేంద్ర కమిటీ నాయకులు మోదుపల్లి రాజేశం, చెలకలపల్లి శ్రీనివాస్, బ్రాంచ్ సెక్రటరీలు దూట శేషగిరి, కోండ్ర అంజన్న, పల్లె సురేందర్, మాసాడి సాయి చరణ్, ఫిట్ సెక్రటరీలు మురళి, పులిపాక శంకర్, మీస రాజు, లక్ష్మణ్, రవీందర్, జోసఫ్, అప్సర్ పాషా, అభిషేక్, భాస్కర్, మల్లారెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

జూలపల్లి ప్రభాతవార్త:



జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో బుధవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ జూలపల్లి మండల ప్రజలంత ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో,పాడిపంటలతో,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కృపాకటాక్షాలు ఉండాలని ఆయన కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్, కందుకూరి అంజయ్య,పెసరు స్వామి, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె రాములు గౌడ్,తీగల అశోక్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గౌడ సంఘం సోదరులు,సోదరిమణులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టి వేత....కేసు నమోదు

వీణ వంక-ప్రభాతవార్త:

వీణవంక మండలం కొండపాక మానేరు వాగు నుండి అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కం డ్రైవర్ గా టి ఎస్ 02 యు బి నెంబర్ గల ట్రాక్టర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా వీణవంక వైపు పోతుండగా అటు వైపు గస్తీ కి వచ్చిన పోలీసులు రెడ్డిపల్లి గ్రామం వద్ద పట్టుకొని స్టేషన్ కు తరలించి యజమాని తో పాటు డ్రైవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి బుధవారం తెలిపారు.

## మామిడి తోట కాలి రైతుకు నష్టం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రాయలింగు గుట్ట సమీప ప్రాంతంలో ఉన్న మామిడి తోట ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతి అయింది మండల కేంద్రము నకు చెందిన దొప్ప శ్రీనివాస్ ఏడున్నర ఎకరాల మామిడి తోట ఉండగా ప్రమాదవశాత్తు బుధవారం మామిడి తోటకు మంటలంటుకొని మామిడి కాయలతోపాటు పైపులైన్ కాలిపోయి తోట అంతా అగ్నికి ఆకులు నల్లబడిపోయాయి. సుమారు మూడు లక్షల రూపాయలు నష్టపోయినట్లు మామిడి తోట రైతు దొప్ప శ్రీనివాస్ తెలిపారు. కావాలనే మామిడి తోటకు కొందరు నిప్పు పెట్టారని దొప్ప శ్రీనివాస్ ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ప్రభుత్వ స్పందించి తగు న్యాయం చేయాలని శ్రీనివాస్ తెలిపారు.

## అగ్నిప్రమాదంలో మక్క పంట దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త:



మండలంలోని మల్యాలలో బొడ్డు శ్రీనివాస్ అనే రైతుకు చెందిన 1.20 ఎకరాల మక్క చేను బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో పంట పూర్తిగా దగ్ధమైంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం ఓదెల మండలంలోని గుంపుల శివారులో మక్క చేను కోసి కంకులు అక్కడే ఉంచాడు. అకస్మాత్తుగా మంటలు చెలరేగి మక్క చేను అంటుకుని చేను మొత్తం కాలి బూడిదయ్యిందని బాధిత రైతు బోరున విలపించాడు. దీంతో పాటు పైపులు, వైర్లు మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో 1.50లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చేతికి వచ్చిన సమయంలో ఇలా అగ్ని ప్రమాదంలో పంట దగ్ధం కావడంతో కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. బాదిత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని సర్పంచ్ బూసి సదాశివరెడ్డి తో పాటు, గ్రామస్థులు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## మాల్దీవుల నుంచి వచ్చి.. అప్పుల బాధతో బలవన్మరణం

**బొల్లారంకు చెందిన గల్ఫ్ కార్మికుడు సుద్దాల వేణు ఆత్మహత్య**

**ప్ర్యభుత్వం ఆదుకోవాలి : సర్పంచ్ సౌజన్య మల్లికార్జున్**

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుద్దాల వేణు (36) ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక బుధవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉపాధి నిమిత్తం మాల్దీవులకు వెళ్లిన వేణుకు అక్కడ సరైన పని దొరకకపోవడంతో ఇటీవల స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి సిరిసిల్లలో అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు.మాల్దీవులకు వెళ్లేందుకు చేసిన అప్పులు, కుటుంబ పోషణ భారం కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన వేణు బుధవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడికి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వేణు మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా ఆదుకుని, పిల్లల చదువులకు భరోసా కల్పించాలని బొల్లారం గ్రామ సర్పంచ్ సండేసారి సౌజన్య మల్లికార్జున్, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## కట్టుకున్నోడినే కడతేర్చిన భార్య

రామడుగు ప్రభాతవార్త:



కట్టుకున్న భర్తనే కడతేర్చిన ఘటన మండలంలోని కొక్కెర కుంట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొక్కెర కుంట గ్రామానికి చెందిన వేముల రాజయ్య(70) అనునతను తన కుటుంబ సభ్యులకు తెలియకుండా ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇతరులకు అమ్మేశాడని, ఇలా ఎందుకు చేసావు అని భార్య, వేముల కనకమ్మ,కుమారుడు శేఖర్ అడుగగా మద్యం సేవించి నానా బూతులు తిడుతుండేవాడని ఇట్టి విషయంపై తరచుగా గొడవలు జరుగుతున్నాయని, ఇదే క్రమంలో మంగళవారం రాత్రి రాజయ్య కు భార్య కనకమ్మకు గొడవ జరిగిందని మంచం మీద కూర్చొని ఉన్న రాజయ్యను పక్కనే ఉన్న రోకలి బండతో తలపై చాతిపై బాధడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రాజయ్య కూతురు సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామడుగు ఎస్ఐ కే రాజు తెలిపారు.

## టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి ఎస్సారెస్పీ కాలువ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన కోట నిరంజన్‌రెడ్డి తన స్నేహితుడు నాంసానిపల్లి గ్రామానికి చెందిన పోతుగంటి రాజుతో కలిసి బైక్‌పై కరీంనగర్‌కు వెళ్తుండగా ప్రమాదం జరిగింది.కరీంనగర్ వైపు బూడిద లోడుతో వెళ్తున్న టిప్పర్‌ను డ్రైవర్ అతివేగంగా, నిరక్ష్యంగా నడుపుతూ వెనుక నుంచి బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో నిరంజన్‌రెడ్డి నడుం భాగంపై టిప్పర్ టైరు ఎక్కడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోతుగంటి రాజుకు స్వల్ప గాయాలయ్యాయి.మృతుడి భార్య కోట అపర్ణ ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ పెంచాల రవీందర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు.

# గాలివాన బీభత్సం.. కోళ్ల ఫారం ధ్వంసం

## మన్నెగూడెంలో రైతుకు భారీ నష్టం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన భారీ గాలివాన ఓ కోళ్ల రైతు జీవితాన్ని అతలాకుతలం చేసింది. గ్రామానికి చెందిన నల్ల నరేందర్ నిర్వహిస్తున్న బాయిలర్ కోళ్ల ఫారం తీవ్ర గాలివాన ప్రభావంతో పూర్తిగా ధ్వంసమైంది. సుమారు ఎనిమిది వేల బయిలర్ కోళ్లను పెంచుతున్న ఈ ఫారంకు భారీ స్థాయిలో ఆస్తి, ఆర్థిక నష్టం సంభవించినట్లు బాధితుడు తెలిపారు. గత కొంతకాలంగా అప్పులు చేసి, కష్టపడి కోళ్ల పెంపకాన్ని జీవనాధారంగా కొనసాగిస్తున్న నరేందర్‌కు ఈ ఘటన తీవ్ర ఆవేదనను మిగిల్చింది. గాలివాన ధాటికి రేకులతో నిర్మించిన షెడ్డు మొత్తం నేలమట్టమైపోవడంతో కోళ్ల సంరక్షణ పూర్తిగా దెబ్బతింది. షెడ్డు ధ్వంసం వల్లనే సుమారు ఐదు నుండి ఆరు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. పామ్ లో పెంచుతున్న బాయిలర్ కోళ్లలో అనేక కోళ్లు మృతి చెందగా, మరికొన్ని గాయపడి ఉపయోగించలేని పరిస్థితి ఏర్పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. కోళ్ల ద్వారా దాదాపు పది లక్షల రూపాయల వరకు నష్టం సంభవించినట్లు అంచనా వేస్తున్నారు. ఘటన విషయం తెలుసుకున్న గ్రామస్థులు ఫారం వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఒక్కసారిగా సంభవించిన ఈ ప్రకృతి విపత్తుతో రైతు కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. తనకు జరిగిన నష్టాన్ని అధికారులు గుర్తించి తక్షణ సహాయం అందించాలని నల్ల నరేందర్ ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

## టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర సెక్రటరీ గా కొండ్లెపు అర్జున్ నియామకం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర సెక్రటరీ గా కోరుట్ల మండల కేంద్రానికి చెందిన కొండ్లెపు అర్జున్ మోచి ని నియామిస్తూ రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం డిల్లీలో ఇందిరా భవన్ లో జరిగిన సమావేశంలో ఏఐసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ రాజేందర్ పాల్ గౌతం నియామక పత్రాలను విడుదల చేశారు . ఈ సందర్భంగా కొండ్లెపు అర్జున్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర లో ఎస్సీ ఉపకులాలను గుర్తిస్తూ నన్ను రాష్ట్ర సెక్రటరీ గా నియమించడం చరిత్రత్మాకమని అన్నారు. టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ బలోపేతం కోసం కృషి చేస్తునే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకుపాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, 57 ఎంబస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం లకు కృతజ్ఞతలు తెలిపారు.

## జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

ప్రాథమిక భారతదేశ నిర్మాణానికి శాస్త్రీయ దృక్పథానికి అలినోద్యమానికి ఎనలేని సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మే 27 1964న జవహర్ లాల్ నెహ్రూ మృతి చెందారని, ప్రతి ఏటా మే 27న దేశవ్యాప్తంగా ఆయన స్మారక స్థలమైన శాంతివాన్ న్యూఢిల్లీ వద్ద ప్రముఖులు నివాళులు8 అర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఎ నయీం, కౌన్సిలర్ సోగ్రాభి, నాయకులు నజ్జు, ఏఆర్ అక్బర్, ఎంబేరి సత్యనారాయణ, చెట్మెల్లి రంజిత్ గుప్తా, అశోక్, నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు పూర్తి చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



రైస్ మిల్లర్లు, లారీ ఓనర్లతో మాట్లాడి సరైన సమయంలో ధాన్యం తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అకాల వర్షానికి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని అధికారులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల మున్సిపల్ విలీన గ్రామమైన ఏకిన్ పూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం మార్కెట్ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు రైతులతో కలిసి మాట్లాడారు. అనంతరం రైస్ మిల్లలతో లారీ ఓనర్లతో మాట్లాడి సరైన సమయంలో ధాన్యం తూకం వేయాలని తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, అకాల వర్షానికి ధాన్యం పడితే అలాంటి ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని, రైతులకు ఇబ్బందుల్లేకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన ధాన్యాన్ని అన్లోడ్ చేసి వాహనాలను పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి, కోరుట్ల నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, రైతులు లక్ష్మణ్, శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టులో తాటి చెట్లపై పిడుగుల వర్షం

**మల్యాల/ ప్రభాతవార్త**



మల్యాల మండలంలో మంగళవారం అర్ధరాత్రి పిడుగుల వర్షం కురిసింది, పొద్దంతా నిప్పుల కుంపటిలా భానుడు ప్రతాపం చూపగా, అర్ధరాత్రి వేళ ఉరుములు మెరుపులతో కురిసిన పిడుగుల వర్షం ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది, అకస్మాత్తుగా చిరు చినుకులతో మొదలై భారీ ఎత్తున గాలి వానా బీభత్సం సృష్టించింది, దీని ప్రభావంతో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది, దీనికి తోడు పలుచోట్ల పిడుగులు పడ్డాయి, కొండగట్టు పరిసర ప్రాంతాలలో తాటి చెట్ల పైన పిడుగులు పడ్డాయి, దీంతో తాటి చెట్ల పైభాగం మంటలు చెలరేగి నివాస ప్రాంత ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు, ఓవైపు వరి పొలాల్లో కొయ్యాలు కాల్చడంతో అనేకచోట్ల అగ్ని ప్రమాదాలు సంభవించి వరి కుప్పలు ఈత వనాలు ప్రమాదాలకు లోన వుతుండగా, మరోవైపు వర్షంతో పాటు పిడుగుల వల్ల చెలరేగిన మంటలతో విపరీతమైన గాలి దుమారం వల్ల చుట్టుపక్కల ఎక్కడ అగ్ని ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు రాత్రిళ్ళు జాగారం చేశారు,

కోరుట్ల వార్త

## ఈదురుగాలుల దాటికి లేచిపోయిన కోళ్ల ఫారం పైకప్పులు

**మేడిపల్లి:/ భీమారం :**



భారీగా వీచిన ఈదురు గాలుల దాటికి కోళ్ల ఫారం షెడ్డు పైకప్పులు ఎగిరిపోవడంతో పౌల్ట్రీ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన దుంపల అశోక్, భీమారం మండలం లింగంపేట గ్రామానికి చెందిన కంచి శంకర్ లకు చెందిన కోళ్ల ఫారంలో పైకప్పులు ఎగిరిపోవడంతో కోళ్లు మృత్యువాత పడటంతో పాటు రేకుల షెడ్డు కు తీవ్ర నష్టం వాటిల్లింది, కంచి శంకర్ కు ఎనిమిది లక్షలు, దుంపల అశోక్ కు 6 లక్షల నష్టం వాటిలినట్టు బాధిత పౌల్ట్రీ రైతులు తెలిపారు వ్యవసాయ పశు సంవర్ధక శాఖ అధికారులు పరిశీలించి ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టం జరగడంతో ఆదుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, జగిత్యాల జిల్లా పౌల్ట్రీ ఫార్మర్ అసోసియేషన్ అధ్యక్షులు నోముల నరసింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## దేవాలయాల పారదర్శక నిర్వహణకు సోషల్ ఆడిట్ తనిఖీలు

### మన్నెగూడెం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఎండోమెంట్ శాఖ పరిశీలన

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈరోజు ఎండోమెంట్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించారు. ఉమ్మడి మేడిపల్లి, భీమారం మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ఎండోమెంట్ అధికారులచే ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. దేవాలయాల ఆదాయ–వ్యయాలు, హుండీ లెక్కలు, రికార్డుల నిర్వహణ, ఆలయ ఆస్తుల పరిరక్షణ, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు వంటి అంశాలను అధికారులు పరిశీలించారు. ఆలయాల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత విధానం ఉండేలా సోషల్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆలయ కమిటీలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. దేవాలయాల అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ శాఖ సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆకస్మిక తనిఖీలు

వర్షాలు ముంచుకొచ్చేలోగా రైతుల ధాన్యం మిల్లులకు చేరాలి

అన్‌లోడింగ్‌లో జాప్యం వద్దు

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 27, ప్రభాతవార్త:**



జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా, వర్షాలు పడేలోగా మొత్తం ధాన్యం మిల్లులకు చేర్చాలని స్పష్టం చేశారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంతో పాటు జాఫ్రాపూర్, కొరిటికల్ గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉదయం సోన్ మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి చేరుకున్న కలెక్టర్, అక్కడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇప్పటివరకు కేంద్రానికి వచ్చిన మొత్తం ధాన్యం, కొనుగోలు చేసి మిల్లులకు తరలించిన ధాన్యం, నిర్ణీత తేమ శాతానికి చేరి తూకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. "రైతు తీసుకొచ్చిన ధాన్యం తేమ శాతం సరిపోగానే అదే రోజు తూకం వేయాలి. తూకం వేసిన ధాన్యం ఒక్క బస్తా కూడా కేంద్రంలో ఉంచకూడదు. వెంటనే లారీల్లో మిల్లుకు పంపించాలి" అని ఐకేపీ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఆలస్యం చేస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్కడి నుంచి నేరుగా జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులకు వెళ్లిన కలెక్టర్, కొనుగోలు కేంద్రాల నుంచి వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల బయట వేచి ఉన్న లారీల సంఖ్య, అవి ఎన్ని గంటల నుంచి ఉన్నాయి, రోజుకు ఎన్ని లారీలు అన్‌లోడ్ చేస్తున్నారు వంటి వివరాలు మిల్లర్లను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ శాఖ వర్ష సూచన నేపథ్యంలో అన్‌లోడింగ్‌లో ఒక్కరోజు ఆలస్యమైనా ధాన్యం తడిసి రైతు నష్టపోతాడని గుర్తుచేశారు. "హమాలీల కొరత ఉంటే వెంటనే అదనపు సిబ్బందిని పెట్టుకోండి. రాత్రి వేళల్లో కూడా అన్‌లోడింగ్ చేసి లారీలను ఖాళీ చేయండి. లారీలు నిలిచిపోతే కొనుగోలు కేంద్రాల్లో తూకం ఆగిపోతుంది" అని మిల్లర్లకు స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ నుంచి మిల్లింగ్ వరకు ఎక్కడా అంతరాయం లేకుండా చూసేందుకు పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ శాఖల అధికారులు ఉమ్మడిగా పనిచేయాలని ఆదేశించారు. ప్రతి మిల్లుకు ఒక నోడల్ అధికారిని నియమించి రోజువారీ నివేదిక తెప్పించుకోవాలని సూచించారు. మధ్యాహ్నం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ కూడా అన్‌లోడింగ్ వేగం పెంచాలని, వచ్చిన ధాన్యాన్ని అదే రోజు దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, డీఎస్ఓ రాజేందర్, డీఎం సుధాకర్, సోన్ తహసిల్దార్ సంతోష్, మామడ తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత మండలాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాలో ఇంకా సుమారు 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు,

భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

**జైపూర్,మే 27, ప్రభాతవార్త:**



ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష ్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లిలో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 51 వేల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 36 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములో 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేసే అవకాశం ఉందని, 50 మంది హమాలీలు పనిచేస్తున్నారని, రైస్ మిల్లులు, గోదాముల వద్ద ధాన్యం ప్రక్రియ వేగంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 62 శాతం ట్యాబ్ ఎంట్రీ జరిగిందని, సంబంధిత రైతుల ఖాతాలలో 48 గంటలలో నగదు జమ చేయడం జరుగుతుందని, 3 రోజులలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరంజన్ రెడ్డి అకాల మరణం బాధాకరం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

ఓదెల మండలం మడక గ్రామ ఉపసర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి అకాల మరణం తీవ్ర బాధకు గురి చేసిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కోట నిరంజన్ రెడ్డి మృతి చెందడంతో ఆయన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రమాదానికి సంబంధించిన



వివరాలను పోలీసులను అడిగి తెలుసుకున్నారు. కోట నిరంజన్ రెడ్డి రెండు పర్యాయాలు మడక గ్రామ ఉపసర్పంచ్‌గా ఎన్నికై ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం, గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. నిరంజన్ రెడ్డి మరణం తమకు తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే విజయరమణ రావు హామీ ఇచ్చారు. ఆయన మృతి స్థానికంగా విషాద ఛాయలు అలుముకునేలా చేసిందన్నారు.

# తాగునీటి పైప్ లైన్ ధ్వంసం... ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

**-మరమ్మతులు చేపట్టాలని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి డిమాండ్**

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలం ఓడెడ్ గ్రామంలో తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో భాగంగా రోడ్డు పక్కన గుంతలు తవ్వుతుండగా, మానేరు నుండి గ్రామానికి వస్తున్న ప్రధాన తాగునీటి పైప్ లైన్ ధ్వంసం అయింది. మంగళవారం జరిగిన ఈ ఘటనతో గ్రామంలోని ప్రజలకు నీటి ఎద్దడి మొదలైందని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో నీటి అవసరం ఎక్కువగా ఉందని, పైప్ లైన్ ధ్వంసం కావడం వల్ల ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పైప్ లైన్ ధ్వంసం చేసిన హైవే అధికారుల కోసం విచారించగా, ఎవరూ అందుబాటులో లేకపోవడంపై సర్పంచ్ మండిపడ్డారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ ప్రజల దాహార్తిని తీర్చే పైప్ లైన్‌ను పాడు చేయడం దారుణమని ఆమె పేర్కొన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ధ్వంసమైన పైప్ లైన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించి, గ్రామానికి నీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆమె కోరారు. లేనిపక్షంలో గ్రామస్థులతో కలిసి ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ కె.హరిత**

**కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 27, ప్రభాతవార్త:**



రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్నందున అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి నితికా పంత్, అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, డిఎస్పి అశోక్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 1న కెరమరి మండలం కొటారి గ్రామంలో ఇందిరమ్మ నివాస గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం, లబ్ధిదారులతో కలిసి భోజనం, ముఖాముఖి కార్యక్రమం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారిపై గుంతలను పూడ్చాలని సూచించారు. సాయంత్రం కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో బహిరంగ సభ ఉన్నందున సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొఠారి గ్రామం నుండి కాగజ్ నగర్ ఎక్స్ రోడ్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన వస్తున్నందున అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. బహిరంగ సభలో ప్రముఖుల గ్యాలరీ, వీడియో గ్యాలరీ ఏర్పాటు చేయాలని, అధికారులు సమన్వయంతో వ్యవహరించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. అంతకుముందు ఈనెల 29న రెబ్బెన మండలం రౌట సంకెపల్లిలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటించను నందున సమీకృత కలెక్టరేట్ అధికారులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమీక్ష నిర్వహిస్తారని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గవర్నర్ హెలికాప్టర్ ద్వారా వస్తున్నందున హెలిప్యాడ్ ప్రదేశంలో అంబులెన్స్ కాన్వాయ్ ను సిద్ధంగా ఉంచాలని, కలెక్టరేట్ కు వస్తున్న తరుణంలో గవర్నర్ కు పోలీసు గౌరవ వందన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గవర్నర్ పర్యటనకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్, రెవెన్యూ, విద్య, వైద్య, విద్యుత్, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

### వర్షాల వల్ల రైతులకు ఇబ్బంది కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** అకాల వర్షాలు కురుస్తున్నందున వరి ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలని, వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్య వేక్షణలో భాగంగా మెటుపల్లి మండలంలోని రామలచ్చక్కపేట, ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ధాన్యం తూకం, నిల్వ,రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అలాగే ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతుల ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని,మిల్లుల వద్ద త్వరగా ధాన్యం అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెటుపల్లి ఆర్డీవో నరసింహ రావు,డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు నీత, వరప్రసాద్,ఎంపిడివో సురేష్, పాల్గొన్నారు.

## అనధికార లేఅవుట్లపై మెట్‌పల్లి మున్సిపాలిటీ ఉక్కుపాదం

### అనుమతులు లేని లేఅవుట్ ల పై చర్యలు

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్



**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లపై మున్సిపల్ అధికారులు బుధవారం కఠిన చర్యలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది బ్లూ ఫాక్స్ వెనుక ఉన్న ప్రాంతంతో పాటు 8వ, 9వ వార్డుల్లో అనధికారికంగా ఏర్పాటు చేసిన ప్లాట్ల లే అవుట్లలోని హద్దురాళ్లు, ఖనీలను జేసీబీ సహాయంతో తొలగించారు. పట్టణంలో అనుమతి లేకుండా లేఅవుట్లు ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, మున్సిపల్ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసినట్లయితే భవిష్యత్తులో నిర్మాణ అనుమతులు మంజూరు కావని తెలిపారు. అదేవిధంగా అలాంటి ప్రాంతాల్లో మున్సిపాలిటీ తరఫున ఎలాంటి మౌలిక సదుపాయాలు కూడా కల్పించబడవని హెచ్చరించారు. ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత లేఅవుట్‌కు మున్సిపల్ అనుమతి ఉందో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. మున్సిపాలిటీ అనుమతి పొందిన లేఅవుట్లలో మాత్రమే స్థలాలు కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

### .ఎలక్ట్రికల్ వాహనాలపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలి.




**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, అన్ని ఎలక్ట్రికల్ వాహనాల పై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణం లో జువ్వాడి భవన్ లో వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, సేవదల్ జిల్లా అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్ లు మాట్లాడుతూ... బిజెపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి పెట్రోల్ ధరలు పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుండన్నారు. కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కస్తూ పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందా న్నారు. ఇప్పటికైనా పెంచిన ధరలను వెంటనే తగ్గించి సామాన్యులకు అండగా నిలవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రం సామాన్యులకు అందుబాటులో వుండే విధముగా ఎలక్ట్రికల్ వాహనాల పై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు ఇంచార్జి బుర్ర మహేందర్ గౌడ్, సదానంద చారి పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి,రైస్ మిల్లులకు తరలించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అధికారులను కోరారు.పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను బుధవారం జువ్వాడి కృష్ణారావు సందర్శించి, మాట్లాడుతూ..వరి, మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని, గన్ని సంచులు వెంటనే రైతులకు సరఫరా చేసి మొక్కజొన్న ధాన్యాన్ని గోదాములకు తరలించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు అంజిరెడ్డి,వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు నాయిని సురేష్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ఈత చెట్ల పరిశీలన



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు లు మండలంలోని మెట్ల చిట్టాపూర్ గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురయిన ఈతవనాన్ని బుధవారం పరిశీలించారు. అనంతరం బాధిత గౌడ సోదరులతో బిజెపి నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ మండలంలోని మెట్ల చిట్టాపూర్,పెద్దాపూర్,కోనరావుపేట గ్రామాలలో పెద్ద ఎత్తున ఈత చెట్టు దగ్ధం కావడంతో బాధిత గౌడ సోదర కుటుంబాలకు యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారాన్ని అందజేయాలని జిల్లా కలెక్టర్ కి లేఖ రాయడం జరిగిందన్నారు.కేవలం ఈత చెట్లు మాత్రమే కాకుండా, బోర్ వెల్ మోటర్, కరెంటు స్టార్టర్లు, పైపులు అన్నీ కూడా దగ్ధమై పెద్ద ఎత్తున నష్టం జరగడం నిజంగా బాధాకరమని, నష్టపోయిన గౌడ సోదరులకు నష్టపరిహారమందేవరకూ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజు పాల్ రెడ్డి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనూప్ రావు,తుకారాం గౌడ్, చిలువేరి మహేష్,రాజేందర్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లికార్జున్ గౌడ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మనగర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా మల్లికార్జున గౌడ్ ను నియమిస్తూ.. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్ పట్టణంలోని జువ్వాడి భవన్ లో బుధవారం నియామక పత్రం అందజేశారు.అలాగే ఉపాధ్యక్షులు గా మెడిచేలిమల ఈశ్వర్, కార్యదర్శి గా రాజేష్, శ్రీకాంత్,దీపక్ లకు నియామక పత్రం అందచేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి రైసొద్దీన్, బీసీ వెల్ఫేర్ అధ్యక్షులు చిలివేరి దిలీప్ గౌడ్,యువజన విభాగం అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్,నియోజకవర్గ ఇంచార్జి అమ్ముల రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన శాంతమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె కుటుంబం విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. శాంతమ్మ దహన సంస్కారాల నిర్వహణ కోసం ట్రస్ట్ సభ్యులు రూ.5 వేల విలువైన కట్టెలతో పాటు 25 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సహాయం ద్వారా బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు ట్రస్ట్ సభ్యుల సేవా భావాన్ని అభినందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం చేయడం సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సురిగి శ్రీనివాస్, కౌన్సిలర్ కిషోర్, మనోజ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న నిత్య అన్నదాన సత్రానికి రూ, 50వేల విరాళం

**మల్యాల ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన సత్రం కు బుధవారం కోరుట్ల పట్టణానికి చెందిన శ్రీరాములు అనే భక్తుడు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి స్వామివారి దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో ఉచిత అన్నదాన సత్రం నిర్వహణకు రూ,50 వేల విరాళాన్ని అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు, అనంతరం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో శ్రీరాములు కుటుంబ సభ్యులు శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ ముఖ్య అర్చకులు పవన్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు, కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహరనాథ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ పాల్గొన్నారు,

# తుది దశకు చేరుకున్న కొనుగోళ్ళు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రం ద్వారా ఎంత ధాన్యం సేకరించారు, ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారన్న వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని



రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

# మహిళా సంఘాల అభ్యున్నతికి ప్రభుత్వము కృషి

గంభీరావుపేట, ప్రభాతవార్త

:గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త ఆధ్వర్యంలో మహిళా సంఘాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వము అనేక అనేక రకాలుగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. మహిళా సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నిర్మిస్తున్న నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారము గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఇందిరా మహిళా శక్తి భవనాన్ని కలెక్టర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించి, సమాజంలో జరిగే అన్ని అంశాలపై సంఘ సభ్యులు చర్చించుకోవాలన్నారు. రాజేశ్వరరావు నగర్ గ్రామ సమైక్య సంఘం సభ్యుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వము అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ, ఇందిరా మహిళా శక్తి భవనాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశాలు నిర్వహించినప్పుడు సమాజంలో జరిగే అన్ని విషయాలపై చర్చించి, ఒకరికొకరు తమ ఆలోచనలు పంచుకోవాలని సూచించారు. తద్వారా సమాజంలో జరుగుతున్న విషయాలపై కొంతమేర అవగాహన కలిగి ఉంటారని అన్నారు. గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, దీనిలో భాగంగా మన జిల్లావ్యాప్తంగా ఇప్పటివరకు 113 భవనాలు నిర్మించడానికి అనుమతులు మంజూరు చేయగా, ఇప్పటివరకు 103 భవనాలు గ్రౌండింగ్ పూర్తి చేసి వివిధ దశల్లో నిర్మాణ పురోగతిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇట్టి విషయంలో రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. జిల్లాలో మొట్టమొదటగా రాజేశ్వర్ రావు కాలనీలో మహిళా శక్తి భవనం పూర్తి స్థాయిలో నిర్మించబడి, అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. తక్కువ సమయంలోనే భవనాన్ని నిర్మించినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వివిధ దశల్లో ఉన్న భవనాల నిర్మాణం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా పర్యవేక్షణ చేస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు అంటే కేవలం రుణాలు తీసుకోవడం, చెల్లించడం వరకు మాత్రమే పరిమితం కావద్దని, ప్రతీ విషయం పట్ల అవగాహన కలిగి ఉండాలని, స్వయం ఉపాధి రంగాల వైపు దృష్టి పెట్టి ఆర్థికంగా ఎదిగేందుకు స్థిరమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. ప్రతీ సమావేశానికి మండల స్థాయి అధికారులను ఆహ్వానించి వారు అందించే సలహాలను స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిట్ల బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ లతోపాటు వివిధ శాఖల సిబ్బంది పంచాయతీ పాలకవర్గ సభ్యులు మహిళా సమైక్య సభ్యులు పాల్గొన్నారు

# సామాన్యుని నడ్డి విరుస్తున్న కేంద్రం

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు టోనీ ఆధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ పెంపుపై ట్రాక్టర్ ను తాళ్లతో లాగి మండల కాంగ్రెస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేకే మాట్లాడుతూ కేంద్రం పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ సామాన్యుల నడ్డి విరుస్తుందని అన్నారు. రాష్ట్ర బీజేపీ ఎంపీలు రైతుల పక్షాన మోదీని కలిసి రైతులను ఆదుకునే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసే కుట్రకు కేంద్రం పూనుకుందన్నారు. రైతులను నట్టేట ముంచుతూ రైతు గోస, బీజేపీ భరోసా కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ నిర్వహించడం సిగ్గుచేటు అని అన్నారు. బిజెపి బీఆర్ఎస్ దగ్గర పాఠాలు నేర్చుకోనే కర్మ మాకు పట్టలేదు అని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించింది అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు. రైతు రుణమాఫికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను మహిళల సంఘాలకు



సజావుగా సాగేలా చూస్తున్నాం అని పేర్కొన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటై రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండుతే కేంద్రం కొనేది 40 లక్షల మెట్రిక్ టన్నులే అని అన్నారు. ఉత్తరం భారత దేశంలో పండించే గోధుమలు ఎందుకు కొంటున్నారో చెప్పాలి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ, రైతుల గురించి మాట్లాడే హక్కు బీజేపీ, బీఆర్ఎస్ కు లేదు అని అన్నారు. ప్రతి గింజను కొంటాం రైతులెవరు అధైర్య పడొద్దు అని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అకాల వర్షాల మూలంగా తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన పడద్దని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్ అన్నారు. మంగళవారం రాత్రి గంభీరావుపేట మండలంలో కురిసిన అకాల వర్షం మూలంగా కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉంటుందని ఎవరు దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రకృతి వైపరీత్యాల మూలంగా కురిసిన అకాల వర్షాలకు రాజకీయాలకతీతంగా రైతులకు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. ప్రభుత్వ యంత్రాంగం ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా తూకం అయిన 24 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ కావడం జరుగుతుందని పేర్కొన్నారు.

# రేణుకా ఎల్లమ్మను దర్శించుకున్న తహసీల్దార్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని కందికట్కూర్ గ్రామం లో నున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ ను స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ బుధవారం దర్శించుకున్నారు. అమ్మ వారికి మొక్కులు చెల్లించారు. జాతర సందర్భంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. జాతరలో ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా జాతరను జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## బూత్ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బూత్ స్థాయి నాయకత్వాన్ని ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త బలోపేతం చేయాలని రాష్ట్ర బిజెపి నాయకులు గరిపెల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన బుధవారము గంభీరావుపేట మండల కేంద్రంలో సర్ మరియు బిఎల్ఏ టు ల సమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ స్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేయడం, ఎన్నికల నిర్వహణలో సమన్వయం పెంచడమే బిఎల్ఏ టు సమావేశ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతిపక్షాల తప్పులను ప్రజల్లో బహిర్గతం చేసి ప్రతి కార్యకర్త తన బూత్‌లో కనీసం 20 నుండి 30 కుటుంబాలను సంప్రదించి కొత్త ఓటర్లను నమోదు చేయించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించి పార్టీపై నమ్మకం పెంచే విధంగా ప్రజలతో మాట్లాడాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి పటిష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, నాయకులు నర్సింలు, గణేష్ రెడ్డి, బండ దేవయ్య, పత్తి స్వామి, సర్వోత్తమ్, నాగరాజుగౌడ్, దేవేందర్ గౌడ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్లతో పేదింటి కల సాకారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని పేదింటి కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, మండల గృహ నిర్మాణ ఏఈ భవ్య లతోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నూతన అధ్యక్షునికి కాంగ్రెస్ నేత సన్మానం.

.తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండలం మండెపల్లి గ్రామ అంబేద్కర్ మాదిగ కుల సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన తంగళ్ళపల్లి మహేష్ ను జిల్లా కాంగ్రెస్ ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందని ప్రశాంత్ పేర్కొన్నారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత ప్రశాంత్ కు అంబేద్కర్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదారి రామ్ రెడ్డి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దానవేని పెద్దయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు తంగళ్లపల్లి దేవయ్య, లచ్చయ్య, దేవయ్య, శ్రీనివాస్, రాజు, ప్రవీణ్, రాము, బాబు, రాజు, కొమ్మేట మల్లేశం, పెద్ద మల్లేశం, బాలనర్సు, అంబేద్కర్ సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు మరువలేనివి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 62వ వర్ధంతి కార్యక్రమం జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తా వద్ద బుధవారం కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేష్ ఖన్నా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైజిల్లా డి సి సి అధ్యక్షులు గాజెంగి నందయ్య నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ నిర్మాణంలో నెహ్రూ గారి పాత్ర మరువ లేనిదని, దేశ స్వాతంత్ర అనంతరం వారు ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిర స్థాయి గా మిగిలి పోయాయని, వారు అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యానంతర భారతదేశ అభివృద్ధికి పునాదులు వేసిన మహానేతగా, ప్రజాస్వామ్య విలువలకు మార్గదర్శిగా, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడిగా నెహ్రూ సేవలను



కొనియాడారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి. నాగ బూషణం, సమిండ్ల. శ్రీనివాస్, కౌన్సిలర్ కుర్మచలం. అనిల్,బండ శెంకర్, దుమల రాజ్ కుమార్, ఎన్ స్ యు ఐ అధ్యక్షులు భార్గవ్,బొల్లి శేఖర్, కుర్సీద్,ద్యావన్ పల్లి. రాజేందర్, భోగ నాగ బూషణం, ఉషాకోలా. గంగాధర్, కమాటాల. జగదీష్, ప్రతాప్ సేవాదళ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెట్రోల్ డిజిల్ ధరలు కేంద్రం ఎందుకు తగ్గించడం లేదు

**-కేంద్ర విద్యాలయం తెలంగాణలో న్యాయబద్ధంగా ఏర్పాటు చేయాలి**

**-రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

కేంద్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు తగ్గించడం లేదని కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ముకేశ్ కన్నా పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖేసుకున్న మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పై తీవ్ర విమర్శలు చేశారు గత పది రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నాయని ఆరోపించారు. కేంద్రీయ విద్యాలయం తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిందేనని, అందులో ఎంపీ అరవింద్ ప్రత్యేక గొప్పతనమేమీ లేదని పేర్కొన్నారు. స్థలం కేటాయింపులో కొంత జాప్యం జరిగినప్పటికీ దానిని రాజకీయంగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు.భోగ శ్రావణిపై కూడా ఆయన ఘాటు విమర్శలు చేశారు. పోలీసులపై విమర్శలు చేయడం తగదని, అనుమతుల పరిమితిని దాటి కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులు



చూస్తూ ఊరుకోరని అన్నారు. ఎంపీ అరవింద్, భోగ శ్రావణి ఇద్దరూ పోలీస్ అధికారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పెట్రోల్, డీజిల్ ధరల అంశంపై కేంద్ర ప్రభుత్వం, 2014లో ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం ధరలు ఎందుకు తగ్గించడం లేదని పేర్కొన్నారు.ఇక జగిత్యాల మున్సిపల్ రాజకీయాలపై స్పందిస్తూ, 2020 ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతోనే భోగ శ్రావణి చైర్‌పర్సన్‌గా గెలిచారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఖుర్షిద్ అలీ మైనారిటీ సీనియర్ నాయకులు, ద్యావన పెల్లి రాజేందర్ సేవాదల్ జిల్లా బాధ్యులు ద్యావన పల్లి రాజేందర్, భోగ నాగభూషణం, ఉషాకోల గంగాధర్, కామటాల జగదీశ్, అబ్దుల్ రహీం, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మం డలం రూరల్ అం తర్గం గ్రామానికి చెం దిన గుండ ప్రకాష్ అనారో గ్యంతో మృతి చెందగా, వారికు టుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.ప్రకాష్ మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన ఆయన,మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు నక్కల రవీందర్ రెడ్డి,బోనగిరి నారాయణ,కోలా అరుణ్, గొల్లపల్లి శ్రీనివాస్ తదితర నాయకులు, స్థానికులు పాల్గొన్నారు

# బాస్కెట్ బాల్ లీగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి సుధాన్వికి సన్మానం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ జూనియర్ బాస్కెట్ బాల్ లీగ్ అండర్ 15 టోర్నమెంట్ కు ఇటీవల జరిగిన టీజీబీఎల్ ఆటగాళ్ళవేలంలో జగిత్యాలకు చెందిన వద్దేపల్లి సుధాన్వి నిజాం రాయల్స్ జట్టుకు ఎంపికైన సందర్భంగా సుధాన్వి నీ జగిత్యాల బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగారాష్ట్ర బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జి. వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ అద్భుతమైన అవకాశాన్ని దక్కించుకున్న సుదాన్విని అభినందిస్తూ ముమ్ముందు మిగతా క్రీడాకారులు కూడా ఎంపికవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడి లు,, సీనియర్ క్రీడాకారులు పాల్గొని అభినందించారు.

# ఘనంగా ముగిసిన మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**హాజరైన మాజీ మంత్రి జీవన్ రెడ్డి,వసంత సురేష్**

**రాయికల్ ప్రభాతవార్త:**

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం తో ఘనంగా ముగిశాయి.చివరి రోజున మల్లన్న నాగవెల్లి,అగ్ని గుండాల ప్రవేశం కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా శివసత్తులు,భక్తులు అగ్ని గుండాల గుండా దాటి తమ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం నాగవెల్లి పట్నాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమంనకు హాజరైనా భక్తులకు అన్నదానం



నిర్వహించారు.ఈ కార్యక్రమంనకు మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి,జడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్,గ్రామ మాజీ సర్పంచ్ వాసరి రవి యాదవ్,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జక్కుల మల్లా రెడ్డి యాదవ్,వేల్పుల చిన్న నర్సయ్య,సభ్యులు గోనె విష్ణు,మర్రి తిరుపతి, గంగారెడ్డి, బుచన్న,కమలాకర్,రాజు,వేణు,రాజం,లింగన్న, మల్లేశం,మహేష్, నరేందర్, సంఘ మోహన్,వివిధ గ్రామాల నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం రోజున జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు,పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ,సిబ్బంది హాజరు వివరాలు,బీట్ వ్యవస్థ అమలు,రౌడీషీటర్లు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత,ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు.అధికారులు,సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా,అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ తనిఖీ డీఎస్పీ పురుషోత్తంరెడ్డి,రూరల్ ఎస్.ఐ ఉమా సాగర్,సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్‌ను కలిసిన మేరు సేవ సంఘం సభ్యులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ నామిండ్ల వాణి శ్రీనివాస్ ను మేరు సేవ సంఘం నూతన కమిటీ సబ్యులు బుధవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను అభినందించిన చైర్ పర్సన్, సంఘ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారుఇందులో సంఘ అధ్యక్షులు రాపర్తి వినోద్, సెక్రెటరీ గట్ల శ్రీనివాస్ ,శ్రీకర్ మరియు కార్యవర్గ సభ్యులు ఉన్నారు

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారం కోసం జులై 31 లోపు దరఖాస్తుల సమర్పించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ కొరకు ఆసక్తి గల బాల, బాలికలు తమ దరఖాస్తులను జులై 31 లోగా సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరపున ఇవ్వనున్న ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార జాతీయ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2026 సంవత్సరానికి సంబంధించి అందించనున్న రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులకు జులై 31 లోగా ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

# మానకొండూర్ లో గాలివాన బీభత్సం..

## విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, భారీ చెట్లు నేలమట్టం..

## రాత్రి బస్టాండ్ లోనే నిద్రించిన ప్రయాణికులు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలో మంగళవారం రాత్రి భారీ ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో, పిడుగులతో కూడిన గాలివాన బీభత్సం వానికి విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్లు, ప్రధాన రహదారులకు ఇరువైపులు



ఉన్న భారీ చెట్లు నేలమట్టమయ్యాయి. దీంతో పలు గ్రామాలలో రహదారులపై భారీ వృక్షాలు నేలమట్టం కావడంతో వాహనదారులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెల్ది నుండి వేగురుపల్లికి వెళ్లే రహదారిపై విద్యుత్ స్తంభాలు, వృక్షాలు పడిపోవడంతో వెళ్లడానికి రహదారి లేక వెల్ది గ్రామంలో ఆర్టిసి బస్సులు రాత్రి గ్రామంలోనే నిలిచిపోయాయి. బస్సులో ప్రయాణించిన లక్ష్మీ ్మపూర్, వేగురుపల్లి, ఊటూరు, గ్రామాలకు చెందిన ప్రయాణికులు బస్సులోనే నిద్రించవలసిన పరిస్థితి నెలకొంది. పలు గ్రామాలలో ఈదురు గాలులకు ఇంటి పైకప్పులు, రేకులు, పూరి గుడిసెలు, శిదిలావస్థలో ఉన్న ఇండ్లు నేలమట్టం కావడంతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వెల్ది, లక్ష్మీ ్మపూర్, రంగపేట, ఊటూరు, లింగాపూర్, జగ్గయ్యపల్లి వేగురుపల్లి గ్రామాలలో గాలివాన బీభత్సానికి 11 కెవి లైన్ లో 58 పోల్స్ ఎల్టి లైన్లో 33 పోల్స్, 20 ట్రాన్స్ఫార్మర్స్ నేలమట్టం అయ్యాయి. బుధవారం రాత్రి వరకు మరమ్మతులను అధికారులు చేపడుతున్నారు. గ్రామాలలో కరెంట్ లేక గ్రామాలన్నీ అంధకారంగా మిగిలాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విపత్తు వలన సుమారు రూ.10 లక్షలకు పైగా నష్టం జరిగినట్లు మానకొండూరు ఏఈ సత్యనారాయణ తెలిపారు. వెల్ది నుండి లింగాపూర్ కు వెళ్లే ప్రధాన రహదారిపై పడిపోయిన చెట్లను వెల్ది గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు జెసిపి యంత్రంతో రహదారికి అడ్డం ఉన్న చెట్లను తొలగించారు. దీంతో గ్రామ ప్రజలు సర్పంచ్ సేవలను గుర్తిస్తూ గ్రామస్తులు అభినందించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఏఎస్సై నుండి ఎస్సై గా ప్రమోషన్ బదిలీ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో గత పదిహేడు నెలలుగా ఏ ఎస్సై గా విధులు నిర్వహించిన వీర తిరుపతి బుధవారం రోజున కరీంనగర్ జిల్లా పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం చేతుల మీదుగా ఎస్సై గా ప్రమోషన్ పొంది కరీంనగర్ కు బదిలీ అయ్యారు. 2024 డిసెంబర్ లో చిగురుమామిడి పోలీస్ స్టేషన్ కు ఏ ఎస్సై గా బదిలీ పై వచ్చిన వీరు 2025 ఆగస్టు వరకు డిప్యూటేషన్ పై కోర్టు మానిటరింగ్ సిస్టమ్ లో విధులు నిర్వహించిన అనంతరం తిరిగి చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఏ ఎస్సై గా విధులు నిర్వహించి అనతి కాలం లోనే శాఖా పరంగా, అడ్మినిస్ట్రేషన్ పరంగా చక్కటి మన్ననలు పొందారు. విధుల్లో భాగంగా తనదైన శైలి, పరిధి లోబడి ప్రజల్లో ఫ్రెండ్లీ పోలీస్ భావనతో కేసుల సత్వర పరిష్కారాలు, కుటుంబ తగాదాల కౌన్సిలింగ్ వంటి సామాజిక కోణంలో పని చేసిన వీరిని ఎస్సై దూలం పృథ్వీధర్ గౌడ్, పోలీస్ సిబ్బంది లింగారెడ్డి, అనసూయ, రాజు, గణేష్, విజేందర్, రూప తదితరులు అభినందించారు. చిగురుమామిడి మండల ప్రజలకు వీర తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.



# యశోదలో సరికొత్త ఎంఆర్ లీనాక్ టెక్నాలజీ

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, దేశంలోనే మొదటిసారిగా ఎంఆర్ గైడెడ్ రేడియో తెరఫీ(ఎలెక్ట యూనిటీ ఎంఆర్ లినక్) సాంకేతికతను యశోద హాస్పిటల్స్ అందుబాటులోకి తెచ్చిందని రేడియేషన్ ఆంకాలజిస్ట్ భరత్ డాక్టర్ చంద్ర గుర్రం తెలిపారు. బుధవారం




కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు..ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం భారతదేశంలో క్యాన్సర్ తీవ్రమైన ఆరోగ్య సమస్యగా మారిందన్నారు. 2020లోనే దేశంలో 11.6 లక్షల కొత్త కేసులు, 8 లక్షల మరణాలు నమోదయ్యాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసుల్లో చైనా, అమెరికా తర్వాత భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. దేశంలో ముఖ్యంగా బ్రెస్ట్, ఊపిరితిత్తులు, నోరు, గర్భాశయ ముఖ క్యాన్సర్లు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ కేసులు 57.5 శాతం పెరిగి, 20.8 లక్షలకు చేరుకోవచ్చుని అంచనా ఉందన్నారు. క్యాన్సర్ కణాలను నాశనం చేయడానికి, వాటి పెరుగుదలను అడ్డుకోవడానికి రేడియోథెరపీ అత్యంత ప్రభావవంతమైన చికిత్సగా పనిచేస్తోందన్నారు. ఈ ఖిస్మార్ట్ఖి రేడియేషన్ విధానం ద్వారా పెట్ సిటి అవసరం లేకుండానే ట్యూమర్ తీవ్రతను గుర్తించవచ్చుని తెలిపారు. ఈ సరికొత్త సాంకేతికతతో క్యాన్సర్ బాధితులకు మరింత మెరుగైన, నమ్మకమైన చికిత్స అందుబాటులోకి వచ్చినట్లయిందన్నారు.

# బక్రీద్ పర్వదినాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి..

## ప్రభుత్వ మార్గదర్శకాలు అమలు చేయాలి..

## కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

జిల్లాలో గురువారం జరగనున్న బక్రీద్ పర్వదినాన్ని ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండుగ ఏర్పాట్లపై మున్సిపల్, పోలీస్, పశుసంవర్ధక శాఖల అధికారులతో బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. పండుగ సందర్భంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా స్లాటర్ హౌస్ల వద్ద అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. స్లాటర్ హౌస్ల నుంచి వెలువడే వ్యర్థాలను నిబంధనల ప్రకారం సక్రమంగా డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆవులు, దూడల వధ పూర్తిగా నిషేధమని, దీనిపై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చెక్పోస్టుల వద్ద పోలీసులు, సంబంధిత శాఖ అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే స్లాటర్ హౌస్ల వద్ద మున్సిపల్, పశుసంవర్ధక శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ బక్రీద్ పర్వదినం సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు వేడుకలు నిర్వహించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ఆవులు, దూడల అక్రమ రవాణా జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, డీపీవో జగదీశ్వర్, జిల్లా పశువైద్యాధికారి లింగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కరీంనగర్ వార్త

## సామాజిక పెన్షన్ మంజూరు విధానంలో సాంకేతిక సమస్యలను సవరించండి...!

## రాష్ట్ర ప్రభుత్వానికి బీజేపీ నాయకుని విన్నపం.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత (పెన్షన్) పథకంలో వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించిన సందర్భంలో తక్షణ సహాయం అందించే విధానంలో సాంకేతిక మార్పులు చేయవలసిందిగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి రాష్ట్ర ప్రభుత్వానికి బుధవారం లెటర్ ద్వారా



విన్నవించారు. రాష్ట్రం లో అమలు చేస్తున్న వివిధ రకాలైన సామాజిక పెన్షన్ లకు సంబంధించి, వృద్ధులు, విధవులు, వికలాంగులు మరియు ఇతరులకు అందిస్తున్న పెన్షన్లలో జరుగుతున్న సాంకేతిక పొరపాటును ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని తగిన చర్యలు చేపట్టవలసిందిగా లెటర్ ద్వారా కోరుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సహకార సంఘాలకు సంబంధించిన లబ్ధిదారులు ప్రతి నెలా తమ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రధాన అంశం ఏమిటంటే, వృద్ధ దంపతుల్లో ఒకరు మరణించినప్పుడు, ఉదాహరణకు భర్త మరణించిన సందర్భంలో, భార్య అర్హత మేరకు తక్షణమే పెన్షన్ పొందే హక్కు కలిగి ఉంటుంది. ప్రస్తుతం భర్త ఓఏపీ (వృద్ధాప్య పెన్షన్) పొందుతున్నట్లయితే, ఎంపిడీవో లాగిన్ ద్వారా Transfer of Pension Option ద్వారా విడో పెన్షన్ భార్యకు మంజూరు చేయబడుతోంది. అయితే వికలాంగుల పెన్షన్, టాడి టాపర్ పెన్షన్ మరియు ఇతర రకాల పెన్షన్లు (పురుషులు పొందుతున్న ఇతర పెన్షన్లు) ఎంపీడీఓ లాగిన్ ద్వారా బదిలీ కావడం లేదు. దీనివల్ల పెన్షన్ పొందే భర్త మరణించిన మహిళలకు ఏళ్ళు సంవత్సరాలు గడుస్తున్నా కూడా పెన్షన్ మంజూరు కావడం లేదు. కొత్త పెన్షన్లు మంజూరు అయ్యే వరకు, పాత పెన్షన్ బదిలీ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని అలాగే ప్రస్తుతం బదిలీ సదుపాయం కేవలం ఓఏపి పెన్షన్లకే పరిమితమై ఉండటంతో, ఇతర రకాల పెన్షన్లకు బదిలీ జరగడం లేదని లెటర్ లో పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు తెలియజేయబడింది. కాబట్టి భర్త చనిపోయిన మహిళలకు మంజూరు చేయబడే అన్ని రకాల పెన్షన్ల బదిలీ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించి, అర్హులైన లబ్ధిదారులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసిన కాల్వ..

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని అలుగునూర్ గ్రామంలో గల ఆదర్శ నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ కాల్వ మల్లేశం, పొరండ్ల సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి బుధవారం భూమిపూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ మాట్లాడుతూ, పాతికేళ్లుగా ఎన్నో సమస్యలతో కాలనీవాసులు అష్టకష్టాలు పడ్డామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కార్పొరేటర్ కాల్వ మల్లేశం డ్రైనేజీ నిర్మిస్తుండడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. తమ కాలనీ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పరిష్కరిస్తున్న కార్పొరేటర్ మల్లేశంతో పాటు పొరండ్ల సొసైటీ చైర్మన్ స్వామిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



## దేశ నిర్మాణానికి, పురోభివృద్ధికి జవహర్ లాల్ నెహ్రూ కృషి ఎంతో కీలకం...

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

ఇల్లందకుంట మండల కేంద్రంలో డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారు. ఆయన ఒక గొప్ప నాయకుడు, స్వాతంత్ర భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి గా 1947 నుంచి 1964 సుదీర్ఘ కాలం పాటు దేశాన్ని పాలించి ఆధునిక భారతదేశ నిర్మాతగా ప్రసిద్ధి చెందిన ఘనత ఆయనది భారత దేశ అభివృద్ధి కోసం పంచవర్ష ప్రణాళికలను చేపట్టారు. వ్యవసాయంతో పాటు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేశారు. విదేశీ వ్యవహారాలలో అలీనోద్యమ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు ప్రపంచ శాంతి కోసం పంచశీల సూత్రాలను రూపొందించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ చూపేవారు. అందుకే ఆయన పుట్టినరోజు అయిన నవంబర్ 14ను దేశవ్యాప్తంగా బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కనుమల్ల రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివకుమార్, ప్యాక్స్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గడ్డి శ్రీనివాస్, సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య, మూడెడ్ల రమేష్, జిల్లెల్ల సందీప్ రెడ్డి, గోరుకుంట్ల స్వామి, మాజీ ధర్మకర్త బొమ్మ శ్రీనివాస్, నాయకులు గుండారపు సాయికుమార్, గైకోటి రాజు, గూడెపు ఓదెలు, దంసాని తిరుపతి, రేణిగుంట్ల రవీందర్, తోడేటి మధు, రావుల రాజబాబు, జక్కు కుమారస్వామి, భోగం పృథ్వీరాజ్, పెద్ది అభిలాష్, ధారా నరేష్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జమ్మికుంట మున్సిపల్ సమస్యల పరిష్కారంలో పాలకవర్గం విఫలం..

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు.. వడ్లూరి కిషోర్**

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో పాలకవర్గం పూర్తిగా విపులమైందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సమస్యల పరిష్కారానికై స్థానిక మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని చెప్పినటువంటి మున్సిపల్ పాలకవర్గాలు పూర్తిగా విఫలమైతున్నారని దానికి ఉదాహరణ జమ్మికుంట పట్టణంలోని 16వ వార్డులో డ్రైనేజ్ సమస్యతో పాటు పోలీస్ క్వార్టర్ సమీపంలోపందుల బెడద వలన చిన్నపిల్లలకు వాటితో ప్రమాదం ఉందని అన్నారు. ఎక్కువగా ఉండటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలంలో జమ్మికుంట పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన హౌసింగ్ బోర్డ్ కాలనీ, అంబేద్కర్ కాలనీ, కొత్తపల్లిలోని పలు వార్డులు వర్షపు నీటితో నిండి మురికి నీరు ఇండ్లలోకి వస్తుందని అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులలో మురికి కాలువలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిన పట్టణ సమస్యల పరిష్కరించడంలో విఫలమయ్యారని సమస్యల ధ్యేయంగా పనిచేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలం చెందారని అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలో పన్నులు కట్టించుకోవడంలో రాష్ట్రంలో తొలి మున్సిపాలిటీగా రికార్డులకు ఎక్కినటువంటి మున్సిపాలిటీ సమస్యలు పరిష్కరించడంలో చిట్టచివరి స్థానంలో ఉందని దీనికి పాలకవర్గాలు అదేవిధంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. ఇప్పటికైనా కొత్త పాలకవర్గం ఒక కొత్త ప్రణాళిక తో అన్ని వార్డులను సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి డ్రైనేజ్ సమస్యతో పాటు సీసీ రోడ్డు అదేవిధంగా పట్టణంలోని అర్హత ఉన్నటువంటి ప్రజలకు పింఛన్లు గాని ఇందిరమ్మ ఇల్లు గాని, ఇంటి నిర్మాణానికి అనుమతి పత్రం కానీ ఇంకా ఏ సమస్యలైనా కూడా వెంటనే స్పందించి పరిష్కరించాలని లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలోప్ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ నాయకులు జీడి సదానందంలతోపాటు పలువురు పాల్గొన్నారు.



## ఈసీజీ పేపర్ లేక ఆగిన గుండె పరీక్షలు

### స్పందించిన సర్పంచ్ పబ్బు సతీష్

కమలాపూర్: ప్రభాత వార్త.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్న నిరక్ష్యం రోగులకు పెద్ద కష్టంగా మారింది. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఈసీజీ మిషన్‌కు పేపర్ రోల్ అయిపోవడంతో గుండె సంబంధిత పరీక్షల కోసం వచ్చిన రోగులకు నిరాశే ఎదురైంది. పరీక్షలు జరగకపోవడంతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని కొందరు రోగులు సర్పంచ్ పబ్బు సతీష్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న వెంటనే సర్పంచ్ సతీష్ వెంటనే స్పందించి, సొంత ఖర్చులతో రెండు ఈసీజీ పేపర్ రోల్స్‌ను తెప్పించారు. బుధవారం ఆయన స్వయంగా ఆసుపత్రికి వెళ్లి వైద్యాధికారికి ఆ రోల్స్‌ను అందజేశారు. దీంతో నిలిచిపోయిన గుండె పరీక్షలు మళ్లీ ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ, "ఆసుపత్రిలో చిన్నచిన్న సామాగ్రి లేకపోవడం వల్ల రోగులకు అత్యవసర వైద్య పరీక్షలు ఆగిపోకూడదు. ముందుగానే అన్ని ఏర్పాట్లు చూసుకుని రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి. ప్రాణాలతో చెలగాటం ఆడే నిరక్ష్యం ఇక్కడ పనికిరాదు" అని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని రోగులకు భరోసా ఇచ్చారు. సర్పంచ్ తక్షణ స్పందనపై రోగులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు ఇలా బాధ్యతగా వ్యవహరిస్తే ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.



## కరాటే ఛాంపియన్ షిప్‌లో హుజురాబాద్ విద్యార్థుల ఘన విజయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలో జరిగిన తెలంగాణ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప పోటీలలో హుజురాబాద్‌కు చెందిన గ్లోబల్ శోటోకాన్ కరాటే డు ఇండియా అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో తమ విద్యార్థులు 5 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్, 3 కాంస్య (కటాస్) మెడల్స్ సాధించినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ తెలిపారు.

ఈ సందర్భంగా బుధవారం విజేతలను కౌన్సిలర్ ఎండి. ఖాలీక్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యులు జి. జమదగ్ని, వేల్పుల రత్నం, కొన్ని రాజిరెడ్డి, ఉప్పు శ్రీనివాస్ పటేల్ తదితర ప్రముఖులు శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందించారు.







## హౌసింగ్ బోర్డ్ కాలనీ సందర్శించిన మున్సిపల్ చైర్మన్..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణ పరిధిలోని 6వ వార్డు హౌసింగ్ బోర్డ్ కాలనీ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), స్థానిక కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ లు బుధవారం



సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మెన్ ప్రశాంత్, కమిషనర్ మల్లికార్జున్ లు మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ పరిధిలో వర్షకాలం వస్తుందంటే ముందుగా ముప్పుకు గురయ్యేది ముందుగా గుర్తొచ్చేది హౌసింగ్ బోర్డ్ కాలనీ అని, మా పాలకవర్గం ఏర్పడి నేటికి 100 రోజులు పూర్తిచేసుకున్నాం.. సమయం లేదు.. హౌసింగ్ బోర్డు లో ముందస్తుంగా డ్రైన్ లో పేరుకుపోయిన చెత్త, చెదారం రెండు, మూడు రోజులు స్పెషల్ డ్రైవ్ కింద పనులు పూర్తి చేయాలని ఆవసరం ఉన్నచోట జేసిబి ఉపయోగించి మరమ్మతులు చేయాలని తెలిపారు. వర్షకాలంలో దగ్గర పడుతున్న నేపద్యంలో ప్రస్తుతం ప్రజలకు వరద ముప్పు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. అనంతరం వార్డులో మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు పురప్రముఖులు సుధాకర్, సారాంగం పలువురు మహిళ పాల్గొన్నారు.

## హౌసింగ్ బోర్డ్ వరద కాలువ సమస్య పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వరద కాలువ సమస్య పరిష్కరించాలని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల ఆరవ వార్డు బిజెపి వార్డు అధ్యక్షులు ఎండి జహేదా నసీరోద్దీన్ మున్సిపల్ కమిషనర్ కు బుధవారం వినతిపత్రం అందజేశారు. జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 6వ వార్డు వరద కాలువ నిర్మాణం చేపడతామని గతంలో పనిచేసిన మున్సిపల్ కమిషనర్లు హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని ఆన్నారు. వర్షం పడితే ఇండ్లలోకి నీరు చేరి నిత్యవసర సరుకులు మొత్తం పాడైపోతున్నాయని భయం భయంతో బతికే పరిస్థితి ఏర్పడుతుందని కొంతమంది విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా వరదలకు కొట్టుకపోయినా సంఘటనలు ఉన్నాయని ఇప్పటికైనా హౌసింగ్ బోర్డ్ కాలనీ వరద కాలువపై ఆక్రమణకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తీసుకోకపోవడం వల్ల పలు అనుమానాలు ఉన్నాయని వరద కాలువపై ఆక్రమణకు పాల్పడి నోటీసులు ఎవరెవరికి ఇచ్చారో వాటిని భహిర్గతం చేసి వెంటనే అక్రమ నిర్మాణాలు తొలగించి వరద కాలువ సమస్య పరిష్కరించాలని కోరారు. అలాగే హౌసింగ్ బోర్డ్ లో మోరీలు మొత్తం చెత్త మట్టితో నిండిపోయాయని వాటిని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపు హౌసింగ్ బోర్డ్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వినతి పత్రంలో తెలిపారు.



# సమస్యలు ఎక్కడ ఉంటే...అక్కడే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**అర్ధరాత్రి లెక్కచెయ్యకుండా**

**పర్యటించిన మేడిపల్లి**

**రైతుల కళ్ళాల వద్దకు వెళ్లి**

**ఓదార్చిన సత్యం కలెక్టర్...**

**సీపీ లతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**రైతులకు భరోసా ఇచ్చిన మేడిపల్లి**

**ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం**

**కొనుగోలు చేస్తుంది**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గ పరిధిలో మంగళవారం రాత్రి కురిసిన భారీ ఈదురుగాలులతో కూడిన వర్షానికి గంగాధర, రామడుగు, చొప్పదండి మండలాల్లో కురిసిన భారీ వర్షం కు రైతుల ధాన్యం కళ్లాల్లో తడిసి పోవడం తో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర, సీపీ లతో మాట్లాడి ఆయా మండలాల్లోని గ్రామాల్లో ని కొనుగోలు కేంద్రాల అధికారులను అప్రమత్తం చేయించారు. వెంటనే అర్ధరాత్రి అని కూడా లెక్కచెయ్యకుండా హుటాహుటిన అర్ధరాత్రి నియోజకవర్గం లోని గంగాధర, లక్ష్మీ దేవిపల్లి, బూరుగుపల్లి గ్రామాల్లో దెబ్బతిన్న ఇళ్లను, వ్యవసాయ కల్లాలను సందర్శించి బాధితులను ప్రభుత్వ పరంగా ఆదుకొని తగిన నష్ట పరిహారం అందేలా చూస్తామని సత్యం భరోసా కల్పించారు. రాత్రి కూడా లెక్కచెయ్యకుండా అధికారులతో మాట్లాడుతూ రైతుల కు ప్రజలకు ధైర్యాన్ని ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలు సమస్యలే తన సమస్యలుగా తీసుకుంటూ, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి తప్ప మరేమీ తనకు ముఖ్యం కాదని నిరూపిస్తున్న సత్యం పనితీరు పట్ల నియోజక వర్గం సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నివాసాల ప్రాంతాల్లో పర్యటించారు. విద్యుత్ స్తంభాలు పడిపోతే, వెంటనే సంబంధిత అధికారుల ను అప్రమత్తం చేసి సరి చేయించారు.

# చొప్పదండి వార్త

## నూతన కాంగ్రెస్ అధ్యక్షులను సన్మానించిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుసత్యప్రసన్న

చొప్పదండి,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామక పార్టీ సంస్థాగత ఎన్నికల్లో అత్యధిక మద్దతు లభించిన వారిని అధ్యక్షులుగా ప్రకటించిన నేపథ్యం లో నూతనంగా నియామకం అయిగంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్, చొప్పదండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, చొప్పదండి టౌన్ అధ్యక్షులు నిజాంపురం చందు లను నూతనంగా అధ్యక్షులుగా నియమించిన సందర్భంగా బుధవారం అర్ణకొండ గ్రామంలో తెలియజేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకటరాం రెడ్డి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముత్యం పేట సర్పంచ్ దారం ఆది రెడ్డి,మల్యాల ఫాక్స్ చైర్మన్ ముత్యాల రాంలింగా రెడ్డి,బల్వంత పూర్ సర్పంచ్ కరుణ గణేష్,దేశరాజ్పల్లి సర్పంచ్ కోల రమేష్,చొప్పదండి మునిసిపల్ వైస్ చైర్మన్ పెరు మాండ్ల మానస గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

**గన్ని సంచుల కొరత నివారించాలి**

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి**

చొప్పదండి, ప్రభాతవార్త:

ఆరుగాలం కష్టించి, అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి తాము పండించిన, వరి ధాన్యం, మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు సెంటర్కు వచ్చిన రైతులకు 20 రోజులుగా నిరీక్షణ తప్పడం లేదనీ వెంటనే కొనుగోళ్ళు వేగవంతం చేయాలని, గన్నీ సంచుల కొరత నివారించాలని సిపిఎం పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రోజున చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి గారికి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, మార్కెట్లో మధ్య దళారుల దోపిడిని అరికట్టాలని, రైతులకు సరిపడా గన్ని సంచులు తెప్పించాలని కోరారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా రైతులు మార్కెట్లో జాగారం చేస్తున్నా, పట్టించుకునే ప్రజా ప్రతినిధులు, అధికారులు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్న,ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని మొక్కజొన్న పంటను ఎలాంటి కొర్రీలు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు గన్ని సంచుల అధికారులకు ముందస్తు ప్రణాళికలు లేకపోవడం మూలంగా పంటను మద్దతు ధరకు అమ్ముకోవడం కోసం మార్కెట్లో అన్నదాతలు ప్రతినిత్యం అరిగోస పడుతున్నారన్నారు. ముఖ్యంగా మార్క్ పేడ్ అధికారుల నిరక్ష ్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వెంటనే తగినంత సిబ్బందిని నియమించి కొనుగోళ్ళు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్లలో నిరక్ష ్యం వహిస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా, రైతులకు అండగా ఉండాలన్నారు. పది లక్షల మెట్రిక్ టన్కేంద్ర ప్రభుత్వం మొక్కజొన్న పంటను ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో పండించిన ప్రతి పంటను కొనుగోలు చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ గంగిపెల్లి కుమార్, మాఊరపు శ్రీనివాస్,మారం సత్తయ్య,అశోక్,గంగారం తదితరులు పాల్గొన్నారు.



## త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టి లిఫ్ట్ చేయండి

**తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి**

**కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:



అకాల వర్షానికి తడిసిన ధాన్యం ను కొనుగోలు కేంద్రాలను సందర్శించి త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టి రైతులకు అండగా నిలవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండలంలోని పలు కొనుగోలు కేంద్రాల లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పర్యటించి రైతులతో మాట్లాడారు. అ ప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ తో మాట్లాడారు. కొనుగోలు సెంటర్లను విజిట్ చేసి సమీక్షి ంచాలని కోరారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన లిఫ్ట్ చేసేందుకు లారీలను ఎక్కువగా సమకూర్చి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. అలాగే తడిసిన ధాన్యం కూడా తూకం వేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ను ఎమ్మెల్యే సత్యం కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దాన్యం కొనుగోలు చేయాలని బీఆరెస్ నాయకుల రాస్తారోఖో

రామడుగు, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులతో కలిసి బీఆరెస్ నాయకులు రాస్తారోఖో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రామడుగు మండలంలో దాదాపు 20 సెంటర్లు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో జాప్యాన్ని నిరసిస్తూ రాస్తారోకో నిర్వహిస్తునా న్నమన్నారు. కొనుగోలు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది అని అధికారుల యొక్క నిరక్ష ్యం కండ్లకు కట్టినట్లు కనబడుతోందని క్వింటాల్ కి 9 కిలోలు కట్ చేయడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు.అంతే కాకుండా లారీలు రాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పాలవుతున్నారన్నారు.. రాత్రి కురిసిన వర్షం వల్ల ధాన్యం తడిసి ముద్దలు కావడం జరిగింది ఇంకా పదిహేను రోజులలో రైతులు నార్లు పోసి నాట్లు వేసుకునే పరిస్థితి వచ్చింది అయినా సెంటర్లలో వడ్లు కొనుగోలు పూర్తి కాలేదు అంటే ఈ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని అద్దంలో కనబడుతోంది అన్నారు వెంటనే అధికారులు లారీలను రప్పించి వడ్లు కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ రాజేశ్వరి వారికి నచ్చచెప్పి ఆర్డీవోకు తెలియజేసిన వెంటనే ఆర్డీవో 11లారీలు పంపిస్తా అని మాట ఇవ్వడం వల్ల రాస్తారోకో విరమించారు .ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగి శేఖర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతి, రామడుగు మాజీ సర్పంచ్ పంజాల జగన్మోహన్ గౌడ్, మండల బీఆర్ఎస్ నాయకులు ఒంటెల రమణారెడ్డి, లంక మల్లేశం, పర్లపల్లి మహేష్ కలిగేటి మునిందర్ మిల్కుల తిరుపతి రైతులు గుర్రం నర్సింగం బొమ్మరవేణి నర్సింగం ముత్తయ్య అంజయ్య దండవేణి తిరుపతి పెసరి రవి సామంతుల నర్సింగం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తా

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండలం అర్నకొండ గ్రామం నుండి మల్యాల ఎక్స్ రోడ్డు వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రెండు వరుసల రహదారి నిర్మాణ పనులకు 50 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి బుధవారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారితో కలిసి శంకుస్థాపన చేసిన చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం. అనంతరం మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తీసుకుని నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ నియోజక వర్గంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తానన్నారు. ఈ రోడ్డు వల్ల నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం కొండగట్టుకు వెళ్ళడానికి భక్తులకు మరియు ప్రయాణికులకు చాలా సులభతరం అవుతుందని త్వరితగతిన పనులు పూర్తి చేసి తొందర్లోనే అందుబాటులోకి తెస్తామన్నారు. ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ పాలక వర్గం, పలువురు సర్పంచ్ లు, ఉప సర్పంచులు, మార్కెట్ పాలకవర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు,నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఫాజుల్ నగర్‌లో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్వేములవాడ రూరల్ ప్రభాత వావ్తేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ గ్రామంలో నిర్మించనున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనాలు, మంగళ వాయిద్యాల మధ్య ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ద్వారా మంజూరైన రూ.46 లక్షల నిధులతో ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన మనిషికి మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని అన్నారు. గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించడమే కాకుండా ప్రజల్లో ఐక్యతను బలోపేతం చేస్తుందని చెప్పారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో పలు దేవాలయాల నిర్మాణానికి నిధులు మంజూరై పనులు ప్రారంభం కావడం సంతోషకరమని తెలిపారు. అలాగే ఆలయ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచనలు చేశారు. ప్రజల కోసం పనిచేయాలనే తపన ఉన్నవారికి దేవుడు ఎప్పుడూ మార్గం చూపిస్తాడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడి



పనిచేస్తోందని, ప్రముఖ దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయి స్తున్నట్లు తెలిపారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, రూరల్ మండల అధ్యక్షుడు సోయినేని కర్నాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వకులబరణం శ్రీనివాస్, రంగు వెంకటేష్ గౌడ్, సర్పంచ్ లికిత శేకర్ , ఉపసర్పంచ్ రాకేశ్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సత్తయ్య మరియు పెద్దులు, శేకర్, మల్లేశం, మరియు వార్డ్ సబ్యులు , స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## వేములవాడ కానిస్టేబుల్ రాజశేఖర్ గౌడ్ సేవలు ఆదర్శం

యువ ఫౌండేషన్ ద్వారా వేలాది మందికి

ప్రాణదాతగా నిలుస్తున్న యువసేన

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన 2009 బ్యాచ్ కానిస్టేబుల్ రాజశేఖర్ సమాజ సేవలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. పోలీస్ విధులు నిర్వర్తిస్తూ మరోవైపు యువతకు సేవ చేయాలనే లక్ష్యంతో 2018లో "యువ ఫౌండేషన్"ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన బాధితులకు వెంటనే స్పందిస్తూ రక్తదాతలను సమీకరించడం ద్వారా పలువురి ప్రాణాలను కాపాడుతున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా రక్తం కోసం సహాయం కోరితే యువ ఫౌండేషన్ సభ్యులు తక్షణమే



స్పందించి సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా ప్రమాదాలు, ఆపరేషన్లు, గర్భిణీలు, చిన్నారులకు అవసరమైన సమయంలో రక్తదానం చేసి అండగా నిలుస్తున్నారు. రక్తదాన సేవలకే పరిమితం కాకుండా యువత భవిష్యత్తు కోసం కూడా రాజశేఖర్ ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. పోలీస్, ఆర్మీ మరియు ఇతర ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు ఉచితంగా ఫిజికల్ ట్రైనింగ్ అందిస్తూ మార్గనిర్దేశనం చేస్తున్నారు. ఉదయం వేళల్లో శారీరక దారుఢ్య పరీక్షలపై శిక్షణ ఇవ్వడంతో పాటు ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తున్నారు. అలాగే యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా మోటివేషనల్ క్లాసులు నిర్వహిస్తూ లక్ష్య సాధనపై చైతన్యం తీసుకొస్తున్నారు. క్రమశిక్షణ, సేవాభావం, సమాజంపై బాధ్యత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ మంచి మార్గంలో నడిపిస్తున్నారు. పలువురు యువకులు ఆయన శిక్షణతో ఉద్యోగాలు సాధించారని స్థానికులు పేర్కొంటున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చెయ్యాలని రైతుల రాస్తారోకో

చందుర్తి / ప్రభాతవార్త:



ఆరుగలం శ్రమించి కష్టపడి పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి రోజులు గడుస్తున్న పట్టించుకునే నాథుడే కారవయ్యారని చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని రైతులు బుధవారం వేములవాడ కోరుట్ల ప్రధాన రహదారి పై రాస్తారో, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలో వరుస క్రమంలో తూకం వేయకుండా గ్రామంలోని నాయకుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు డబ్బులు తీసుకొని ధాన్యంతో తూకం వేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం వర్షాలు ప్రారంభం అయ్యాయని, మ్యాచర్ వచ్చిన ధాన్యం తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల రాస్తారోకో వద్దకు చేరుకున్న ఏపీఎం కళ్యాణి, ఎస్సై రమేష్ లు కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వగా రైతులు ధర్నా విరమింప జేశారు.

## మల్యాల గ్రామంలో సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వీడిసి కమిటీ విజ్ఞప్తి

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు, గ్రామంలో ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం, మినీ బస్సు షెల్టర్ నిర్మాణం, ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలం కోసం వినతి పత్రం అందజేశారు, గంగమ్మ గుడి నుండి కొత్త హనుమాన్ టెంపుల్ వరకు పూర్తయిన మూడు కిలోమీటర్ల రోడ్డుకు సహకరించిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు, గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు విడిసి కమిటీ సభ్యులు తెలిపారు,

## ప్రజా ఫిర్యాదులకు తక్షణం స్పందిస్తూ సమర్ధవంతమైన సేవలందించాలి

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**- వేములవాడ పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ**

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణం స్పందిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందించాలని ఎస్పీ మహేష్ బిగితే సూచించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు పోలీస్ స్టేషన్ల పని తీరును మరింత మెరుగు పరిచే దిశగా బుధవారం వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బిగితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, రౌడీ షీటర్లు, నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. అదేవిధంగా స్టేషన్ పరిసరాల పరిశుభ్రదత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు. అధికారులు, సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. రాత్రివేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపైన కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ఎస్పీ వెంట పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్, ఎస్ఐలు ప్రేమానందం, శ్రీనివాస్, ఎల్లా గౌడ్, సిబ్బంది ఉన్నారు.

# వేములవాడ వార్త

## జోగు తీర్థాలు, నాగవెల్లి బోనాలతో కొనసాగిన బీరప్ప మహోత్సవాలు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట గ్రామంలో శ్రీ బీరప్పస్వామి-కమరావతి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో ప్రతిరోజూ వివిధ ఆధ్యాత్మిక, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. మంగళవారం మహోత్సవాల్లో భాగంగా జోగు తీర్థాలు, నాగవెల్లి బోనాల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఇప్పటికే ఉత్సవాల్లో భాగంగా పోచమ్మ బోనాలు, బీరప్పస్వామి వారికి పాలు-నెయ్యి అభిషేకం, వీరగంధాలతో గంగ బోనం, సుంకు కార్యక్రమము, సుగ్గు వేయుట, గంగ బోనాలు, అలాగే బీరప్ప-కమరావతి కళ్యాణం, లక్ష్మి పూజలు వైభవంగా నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా బుధవారం నాగవెల్లి పట్నం, అగ్గి గుండాలు, 28న ఎట్టి మల్లెల వేయుట, 29న గావడి వేయుట, బిడ్డ కుంభం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మహోత్సవాల సందర్భంగా గ్రామాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించగా, భక్తులకు తాగునీరు, ప్రసాద పంపిణీ, పార్కింగ్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలు అధ్యక్షుడు ఎం. కొమురయ్య, ఉపాధ్యక్షుడు జి. పరుశరాం, ప్రధాన కార్యదర్శి సూర మల్లేశం, కార్యవర్గ సభ్యులు మరియు కురుమ యాదవ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.

## వివోఏల నిరవధిక సమ్మెకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండల కేంద్రంలో గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఐకేపీ, వివోఏల ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి నెలకు రూ.20 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే వారికి బీమా సౌకర్యం కల్పించడంతో పాటు విధుల నిర్వహణకు అవసరమైన ట్యాబ్‌లు, నెట్ సౌకర్యాలు అందించాలని కోరారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని, జీవో 58ను సవరించాలని వివోఏలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ మాజీ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, పార్టీ మండల నాయకులు సింగం ప్రసాద్, దండు శ్రీనివాస్, యాస రాజం, గ్రామ అధ్యక్షుడు రాస రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పట్టించుకోని ప్రజా ప్రభుత్వం

రైతు గోస బీజేపీ భరోసా

పర్యటనలో బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:

రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి కాంగ్రెస్ నాయకులు జల్సాలు చేసుకుంటున్నారని బిజెపి శాసనసభాపక్ష నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం రైతు గోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా మంథని మండలం గుంజపడుగు గ్రామంలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తోపాటు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి, మక్కలు, శెనగలు, కందులు కొనుగోళ్లను ప్రభుత్వం గాలికి వదిలేసిందని రైతుల కోసం బిజెపి భరోసా యాత్ర చేపట్టిందన్నారు. ఇప్పటికే 80 శాతం కొనుగోలు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికి గ్రౌండ్ లెవెల్ మాత్రం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కొనుగోలు కేంద్రాల్లో లక్షల కొద్ది క్వింటాళ్ల వరి ధాన్యం కుప్పలు పేరుకుపోయి ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో వరి పండించిన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి ముందుకు రాని ప్రభుత్వం యంత్రాంగం పక్క రాష్ట్రాల్లోని వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి జేబులు నింపుకుంటున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలోని సహచర మంత్రి శ్రీధర్ బాబు సొంత నియోజకవర్గంలో సైతం మూడు కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొని ఉందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆందోళన నిరసనకు దిగిన రైతులపై మంత్రి శ్రీధర్ బాబు నియోజవర్గంలోని కాటారంలో అక్రమ కేసులను పెట్టారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించడానికి కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని రైస్ మిల్లులకు



తరలించడానికి లారీల కొరత కొరత తీవ్రంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సభకు హైదరాబాదు నుండి బస్సులు పంపించిన ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎందుకు తాత్సారం చేస్తుందని ప్రశ్నించారు. ఒక్కరోజు ఇసుక క్వారీలకు వెళ్లే లారీలను వినియోగిస్తే సగం వరి ధాన్య కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని తరలించవచ్చున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి పైన కేసులు పెడుతూ జైలుకు పంపిస్తుందని వారు ఆరోపించారు. రానున్న రైతు గోస బీజేపీ భరోసా యాత్ర చేస్తున్నామని తెలుసుకున్న ప్రభుత్వం తాము వెళ్లే ప్రాంతాల్లో లారీలతో ధాన్యాన్ని తరలిస్తున్నారని అన్నారు. తాము వెళ్లే ప్రాంతాల్లో నుండి ధాన్యాన్ని తరలిస్తారంటే తెలంగాణలోని ప్రతి పల్లెకు తమ వెళ్తామన్నారు. అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, చల్లా నారాయణరెడ్డితో పాటు బిజెపి జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## మంథని వార్త

## మంత్రి ఆదేశాలతో పంట పొలాలకు దారి

పదిహేను సంవత్సరాల నెరవేరిన రైతుల కల

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలం చందనాపూర్ గ్రామ రైతులకు తమ పంట పొలాలకు వెళ్లే దారి లేక ఇబ్బందులు ఎదురయ్యేవి, నిత్యం రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి దారి లేకపోవడంతో అష్ట కష్టాలు పడి రైతులు పంట పొలాలు సాగు చేసేవారు రైతుల ఇబ్బందులను గుర్తించి గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకోవడంతో మంత్రి ఆదేశాలతో పంట పొలాలకు వెళ్లడానికి దారి కల్పించడంతో గత పదిగేను సంవత్సరాల రైతుల కళ నెరవేరడంతో వారి కష్టాలు తీరనున్నాయి. దీంతో రైతులు తమ పంట పొలాలకు వెళ్లడానికి దారి కల్పించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ దారికి సహకరించిదొమ్మటి గట్టయ్య, మల్లె పెల్లి రాజనర్సు, గుమ్మడి నాగరాజ్, మద్దూరి గట్టయ్య, కాసిపేట సారయ్య, మేకల లక్ష్మణ్ రైతులకు మరియు మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పేద కుటుంబాలకు సుందరం ఫౌండేషన్ చేయూత

రామగిరి ప్రభాతవార్త:



సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట స్వామి పటేల్ పలు పేద కుటుంబాలకు కష్ట కాలంలో చేయూతనందిస్తు అండగా ఉంటున్నారు. గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ లోని పేద కుటుంబానికి చెందిన పిడుగు రాజయ్య, ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులని సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకట్ స్వామి పటేల్ బుధవారం పరామర్శించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యంతో పాటు 1000/ రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అలాగే కుంభం కనుకయ్య,అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వారికి వెయ్యి రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇలా చాలా మంది నిరుపేదలకు కష్టకాలంలో అండగా ఉంటూ వారికి మనోధైర్యాన్ని నింపుతూ నిరుపేదల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తూ వారికి భరోసనిస్తున్న సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి పటేల్ కు పలువురు అభినందనలు వ్యక్తం చేస్తుండగా బాధిత కుటుంబ సభ్యులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఆయన వెంట గుండారం గ్రామ ఉపసర్పంచ్ అంబీర్ రాజేందర్, ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కన్నూరి నగేష్, సహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన తాటి బాపు, సధి తల్లి, తాటి లక్ష్మి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ బుధవారం పరామర్శించారు. మృతురాలు లక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపన్న, లద్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తొగరి చంద్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, నాగపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా గర్రెపల్లి సత్యనారాయణ

మంథని ప్రభాతవార్త:



భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా మంథనికి చెందిన గర్రెపల్లి సత్యనారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గర్రెపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా మరింత బాధ్యత పెంచిందని, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన కమిటీ సభ్యులకు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశ్విని కుమార్, ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్ర బోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షుడు రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు దిలీప్ కుమార్ శర్మ, అడ్వైజరి కమిటీ సభ్యులు చిన్మయ చారి అభినందనలు తెలిపారు.

## ఎంపీ ఈటెల రాజేందర్‌ను సన్మానించిన మంథని కౌన్సిలర్

మంథని ప్రభాతవార్త:



మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను బుధవారం మంథని మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డు కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి సన్మానిం చారు.బుధవారం మంథనికి విచ్చేసిన తెలంగాణ తొలి ఆర్థికశాఖ మంత్రి ప్రస్తుత మల్కాజ్ గిరి ఎంపీ ముది రాజ్ బిడ్డా ఈటెల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలసిన బోయిన్ పేట్ 6వ వార్డ్ ఇండిపెండెట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి శాలువతో సన్మానించారు.

## మృతుల బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామగిరి ప్రభాతవార:



రామగిరి మండలంలోని చందనాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రవెల్లి పురుషోత్తం తల్లి లక్ష్మికాంతమ్మ అలాగే యూత్ కాంగ్రెస్ నాయకులు మేకల సాయి యాదవ్ తండ్రి చిన్న మల్లయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను బుధవారం రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.వారి మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య పటేల్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిపెల్లి రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీలు ముస్త్యాల శ్రీనివాస్, ఎలువాక ఓదెలు పటేల్, మోత్కూరి అవినాష్ గౌడ్, యేరవెల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఈగల బెడదతో ప్రశాంత్ నగర్ ప్రజల ఇబ్బందులు

నివారణకు ప్రత్యేక పరిశుభ్రత చర్యలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ప్రశాంత్ నగర్‌లో ఈగల బెడద తీవ్రంగా ఉండటంతో, ప్రజలకు కొంత ఉపశమనం కలిగించేందుకు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రశాంత్ నగర్‌లోని ప్రతి వీధి, ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలనుగ్రామపంచాయతీ సిబ్బందితో పరిశుభ్రం చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లించడం జరిగింది.ఈగలు, దోమల బెడద వల్ల వ్యాపించే వైరల్



మరియు బ్యాక్టీరియా సంబంధిత వ్యాధుల నుండి ప్రజలను రక్షించడం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కొంత ఉపశమనం కలుగుతుందని సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు.గ్రామ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దీంతో గ్రామంలో ఈగలు,దోమలు వ్యాప్తి చెందవని సూచించారు.ఈ కార్యక్రమంలో డా.,, దేవేందర్, ఆశా వర్కర్ స్వప్న, సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్నల దిగుమతి వేగవంతం చేయాలి

అధికారులను ఆదేశించిన ప్రభుత్వ విప్ విజయరమణరావు

**కాల్వశ్రీరాంపూర్ ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లోని మొక్కజొన్నల దిగుమతి గోదామును బుధవారం స్థానిక నాయకులతో ఎమ్మెల్యే విజయ రమణారావు కలిసి పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూగోదాములో చెడిపోయిన 20 వేల గన్ని సంచులను తొలగించి మొక్కజొన్నల దిగుమతికి మరింత స్థలం కేటాయించాలని ఫోన్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు సూచనలు చేశారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. మార్కెట్ యార్డుకు వస్తున్న మొక్కజొన్నల దిగుమతి ప్రక్రియను అధికారులు మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. మార్కెట్ యార్డుల్లో మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణలో



అధికారులు, సిబ్బంది అలసత్వం వహించకుండా, ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగేలా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, సర్పంచ్ బంగారి రమేష్, ఉప సర్పంచ్ గోలి సుధాకర్ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాయమలు రాజమల్లు మాదాసి సతీష్, శ్యామ్ కాంగ్రెస్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామంలో పద్మశాలి సంఘం సేవా కార్యక్రమాలు అభినందనీయంగా కొనసాగుతున్నాయి. గ్రామానికి చెందిన సంఘ సభ్యుల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు పద్మశాలి సంఘం తరఫున రూ.5,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఏనగందుల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన సంఘ ప్రతినిధులు, వారి కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసమయంలో కుటుంబాలకు తోడుగా నిలబడటం సంఘ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో సంఘ ఐక్యతను పెంపొందిస్తూ, సభ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తూ పద్మశాలి సంఘం చేస్తున్న సేవలను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గూడూరు లక్ష్మీకాంతం, ప్రధాన కార్యదర్శి ఎన్నం అశోక్, కోశాధికారి ఏనగందుల రాజేశం, గౌరవాధ్యక్షులు గూడూరి లవన్ కుమార్, సంఘ సభ్యులు ఏనగందుల లక్ష్మీనారాయణ, ఏనగందుల బక్కయ్య పాల్గొన్నారు.

# పెరుక రాజుక విశ్వవిఖ్యాత సాహిత్య శిరోమణి పురస్కారం

చందుర్తి / ప్రభాతవార్త:



ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త, తెలంగాణ ముద్దుబిడ్డ డా. పెరుక రాజు తన అసాధారణ సాహిత్య ప్రతిభకు గుర్తింపుగా "విశ్వవిఖ్యాత సాహిత్య శిరోమణి పురస్కారం - 2026"కు ఎంపికయ్యారు. సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన రచనల ద్వారా సాహిత్య రంగంలో ఆయన కనబరుస్తున్న విశిష్ట సేవలకు ఈ గౌరవం దక్కింది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు శ్రీ నంద మూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో బుధవారం హైదరాబాద్‌లో తెలుగు విశ్వవిద్యాలయంలో ఈ పురస్కారాన్ని డా. పెరుక రాజు కు ప్రదానం చేశారు. రైతు కుటుంబ నేపథ్యానికి చెందిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖ ఆర్మీ విభాగంలో జూనియర్ అధికారి హోదాలో సేవలందిస్తున్నారు. జాతీయ కవిగా, రచయితగా, అనువాదకుడిగా ఆయన అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డా. రాజు ముందంజలో నిలుస్తున్నారు. పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో మై గిఫ్ట్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి సేవలందిస్తున్నారు. ప్రోత్సహించడమే మై గిఫ్ట్ అన్నది ఆయన జీవన సిద్ధాంతంగా కొనసాగుతోందన్నారు. ఈ ఏడాదిలోనే డా. పెరుక రాజు ప్రతిష్ఠాత్మకమైన తొమ్మిది పురస్కారాలు అందుకొని, అనేక గౌరవాలు, గుర్తింపులు సొంతం చేసుకున్నారు. ఆంగ్ల పత్రికల్లో రోజువారీ కాలమ్స్ రాస్తూ సాహిత్య చింతనను మరింత విస్తరిస్తున్నారు. డా. పెరుక రాజు కు లభించిన ఈ గౌరవం ఆయన సాహిత్య ప్రతిభకే కాకుండా జాతీయ విలువలు, సామాజిక బాధ్యత, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ పురస్కారాన్ని "మానవత్వ సత్యంతో జీవించే ప్రతి మనిషికి" అంకితం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలోసిని నిర్మాత బిక్కు నాయక్, పారిశ్రామిక వేత్త రాజ శేఖర్, నటి అనురాధ, వైస్ ఛాన్సలర్ మల్లారెడ్డి , లయన్స్ డాక్టర్ రంజిత్, సాహితీవేత్తలు, సినీ ప్రముఖులు, విద్యావేత్తలు, కళాకారులు, విద్యార్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీ

బుగ్గారం ప్రభాతవార్త:



బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున వివిఎరువుల దుకాణాలను మండల టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపాస్ మెషిన్ ఎరువుల నిల్వలు, రికార్డులు, బిల్లులు తదితర వివరాలను పరిశీలించారు. ఎరువుల యాజమాన్యాలు యూరియాను వ్యవసాయ రైతులకు మాత్రమే విక్రయించాలి. లేదా, వ్యవసాయేతర వ్యక్తులకు విక్రయిస్తే మాత్రం ఎరువుల యజమాన్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. రైతులకు క్రమంగా బిల్లులు ఇవ్వాలి అంటూ బిల్లుల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్న వహించరాదని తెలిపారు. బిల్లుల విషయంలో పరిశీలిస్తూ రైతులకు వెంట వెంట ఎరువు కొన్న రైతుకు వెంటనే బిల్లులు ఇవ్వాలంటూ బుక్కులు పరిశీలించారు. టాస్క్ ఫోర్స్ బృందంలో బుగ్గారం వ్యవసాయ అధికారి అక్షిత, బుగ్గారం పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రావు, రెవెన్యూ అధికారి సురేందర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## కళాశాల భవన మరమ్మత్తు పనులు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రారంభించడం కోసం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి ౹ లు బుధవారం మరమ్మత్తు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో ధర్మపురికి డిగ్రీ కళాశాల మంజూరు అయిందని అన్నారు. ఇకనుండి ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోర్ వెల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్



**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి పట్నాల సందర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి బోర్ వెల్, మోటర్ గురించి ముదిరాజ్ సంఘం నాయకులు అడుగగా ఆయన వెంటనే స్పందించి బోర్ వెల్ బుధవారం రోజున వేయించడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొమ్మనవేని కొమరయ్య, వార్డు సభ్యులు మారం లావణ్యానాగరాజు, చిప్ప అరుణ్, పబ్బాల శంకర్, నిట్టు అంజయ్య, జన్నారం పద్మ భాస్కర్, గాండ్ల స్వప్న రాజు, బోడిగె లక్ష్మణ్, పెద్దిరెడ్డి కిష్టారెడ్డి, కొమ్ము రాజేశం, మేకల రవి, బొమ్మన వేణి అంజయ్య, నొండ్ల మల్లారెడ్డి, భూమల్ల అంజి, బొమ్మనవేణి చంద్రయ్య, బొమ్మనవేని రాకేష్, బత్తిని నర్సింగ్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బైకును ఢీ కొట్టిన టిప్పర్.. మడక ఉపసర్పంచ్ మృతి

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల



మండలంలోని మడక గ్రామ ఉప సర్పంచ్ కోట నిరంజన్ రెడ్డి, పోతుగంటి రాజుతో కలిసి బుధవారం బైక్ పై కరీంనగర్ కు సుల్తానాబాద్ మండలం కట్నపల్లి ఎస్సారెస్పీ కెనాల్ సమీపంలో బైకును వెనుక నుండి టిప్పర్ ఢీకొట్టడంతో నిరంజన్ రెడ్డి నడుంపై టైరు ఎక్కడంతో తీవ్ర గాయాల అక్కడికక్కడే మృతి చెందగా రాజుకు స్వల్ప గాయాలయ్యాయి మడక గ్రామంలో రెండోసారి ఉప సర్పంచ్ గా గెలిచిన నిరంజన్ రెడ్డి మరణ వార్త వినగానే గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి గ్రామంలోని యువత నాయకులు పెద్ద సంఖ్యలో సుల్తానాబాద్ కు వెళ్లారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తన స్వగ్రామం అయిన రూపునారాయణపేట గ్రామంలో శ్రీనివాస్, రాజుమరియు మహిపాల్ ల మాతృమూర్తి అడ్డె భూలక్ష్మి మరణించడంతో వారి పార్థివ దేహానికి అలాగే అదే గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు



అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు ప్రభుత్వ విప్ విజయ రమణారావు వెంట సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**-అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి**

**-కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:

జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు జిల్లా కేంద్రంలో పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న వేడుకలకు సీటింగ్ ఏర్పాట్లు, ఇతర అన్ని కార్యక్రమాలు ప్రోటోకాల్‌కు అనుగుణంగా పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు వేడుకలకు హాజరయ్యె ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలందరికీ తగిన వసతులు సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు.జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, నిర్వహణపై కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రతిబింబించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యక్రమాలపై అవగాహన పెంచే విధంగా ప్రత్యేక ప్రదర్శనలు, సమాచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఫైర్ శాఖ, సఖి, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక థీమ్ ఆధారిత స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామ స్థాయిలో కూడా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలను ఆవిర్భావ వేడుకల్లో ప్రదర్శించాలని, ఆస్తులు, రుణాల పంపిణీ సర్టిఫికెట్లు, స్వశక్తి మహిళలకు బ్యాంకు లింకేజీల పంపిణీ వంటి కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులందరికీ ఆహ్వానాలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.

# తుది దశకు చేరుకున్న కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బుధవారం గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఇప్పటివరకు కేంద్రం ద్వారా ఎంత ధాన్యం సేకరించారు, ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారన్న వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని, తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్ కు వివరించారు. తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు. ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు. తనిఖీలో గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలి

**- బక్రీద్‌కు జిల్లాలో పటిష్ట భద్రత ఏర్పాట్లు**

**- సామాజిక మాధ్యమాల్లో వదంతులను నమ్మవద్దు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**



వేములవాడ, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ శాంతి, సామరస్యాల పరిరక్షణకు సహకరించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే సూచించారు. బక్రీద్ పండగ నేపథ్యంలో వేములవాడ పరిధిలోని ఓల్డ్ అర్బన్ కాలనీలో గల ఈద్గాను ప్రత్యక్షంగా సందర్శించి, భద్రతపరమైన ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసి మెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న ఈద్గాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అవసరమైన అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ ఓస్ట్‌లో 24/7 వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని, సోషల్ మీడియా వేదికలపై విద్వేషాలను రెచ్చగొట్టే మార్ఫింగ్ ఫొటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ఇన్‌స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు, సిబ్బంది ఉన్నారు.

# 17 జీవోను తక్షణమే రద్దు చేయాలి

**గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి**

**ఎంపీ ఈటల రాజేందర్ కు వినతి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** 17 జీవోను తక్షణమే రద్దు చేయాలి అని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ (టీజీసీఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నారు. బుధవారం పెద్దపల్లి పర్యటనకు వచ్చిన మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 17 జీవో వల్ల చిరు వ్యాపారులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బడా బాబుల ప్రయోజనాల కోసం తీసుకువచ్చిన ఈ సెంట్రలైజ్డ్ కొనుగోలు పద్ధతిని మార్చాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారులకు న్యాయం చేయాలన్నారు. ప్రత్యక్షంగా 15000 మందికి, పరోక్షంగా 30000 మందికి జీవనోపాధిని కల్పిస్తున్న పాత విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిర్ణయాల వల్ల వేలాది కుటుంబాల ఉపాధి దెబ్బతినే ప్రమాదం ఉందని, ఈ విషయంలో స్పందించి చిన్న వ్యాపారులను ఆదుకోవాలని కోరారు.

# వరద కాలువ భూమి కబ్జాకు యత్నం..!

**మొరం తీయాలంటే గ్రామస్తుల అనుమతి కావాలి..!**

**నిద్రమత్తులో అధికారులు**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ భూములు, ఆస్తులు రక్షించాలని ప్రభుత్వం చెబుతున్నా..కొందరు మాత్రం యదేచ్ఛగా వరదకాలువ భూమి కబ్జాకు యత్నించడమే గాక,వరద కాలువ మొరం తీయాలన్న అధికారుల అనుమతి తో పనిలేదు..గ్రామస్తుల అనుమతి కావాలట..దీన్ని బట్టి చూస్తే సంబంధిత అధికారులు మాత్రం నిద్ర మత్తులో జోగుతున్నారని తేట తెల్లం అవుతుంది.వివరాల్లోకి వెళితే.. మండలంలోని రామలచ్చక్కపేట,ఆత్మనగర్ శివారులో వరదకాలువ పక్కన,వరదకాలువకు చెందిన భూమిలోనుండి జెసిబి,ట్రాక్టర్ ల ద్వారా గత రెండు రోజులుగా మొరం తరలించి సదరు భూమిని కబ్జాకు యత్నిస్తున్నారని సంబంధిత వరద కాలువ అధికారులకు ఆత్మనగర్ గ్రామస్తులు బుధవారం పిర్యాదు చేశారు.కాగా అధికారులు వస్తున్నారనే సమాచారం తెలుసుకున్న అక్రమ కబ్జా దారులు జెసిబి,ట్రాక్టర్ లను అక్కడినుండి తరలించారు.వరద కాలువ భూమి కబ్జా ఇదేమి కొత్త కాదు.. దాదాపు ఈ ప్రాంతలో ఎవరి భూముల పక్కన వరద కాలువ భూమి ఉన్నా..వారే ఎప్పుడో కబ్జా చేసి వ్యవసాయం చేస్తున్నారు.లక్షలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా వరద కాలువ అధికారులు మాత్రం చర్యలు తీసుకోక పోవడం వెనక ఆంతర్యం అర్థం కావడం లేదని ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కబ్జాకు గురైన వరద కాలువ భూమిని వెలికి తీసి, వరద కాలువ నుండి అక్రమ మొరం రవాణా జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మాధకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

**-కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలిద్దామని ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, యువత, తల్లిదండ్రులు సమష్టిగా మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. బుధవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పాఠశాలలు విద్యాసంస్థల్లో విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాధకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ వాడకంపై ఉక్కు పాదం మోపాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు పోలీసు శాఖ పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నదన్నారు.జిల్లాలో ఇప్పటివరకు 11 కేసులు నమోదు చేశామని 23 మందిని అరెస్టు చేశామని తెలిపారు. 2.763 కేజీల గంజాయి, నాలుగు గ్రాముల సింథటిక్ డ్రగ్, 8.2 గ్రాముల సింథటిక్ డ్రగ్ ను పట్టుకున్నామని పేర్కొన్నారు. ఎక్కడికక్కడ ఉక్కు పాదం మోపుతున్నామని కఠినంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు. పాఠశాలలు విద్యాసంస్థలకు దగ్గర్లో పాన్ షాపులు సిగరెట్ షాపులు ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 30 కేసులు నమోదు చేశామని 63 మందిని అరెస్టు చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా దాదాపు 24 కేజీల గంజాయి స్వాధీనం చేసుకుని 15 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. అదేవిధంగా 123 మందిని బైండోవర్ చేశామని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, ఆర్డీవో మహేశ్వర్,వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, తన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు పరిశీలన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కొరకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులు స్థల చేశారుబుధవారం చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు ఈరోజు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెనా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యం

**తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని పల్లె పల్లెనా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష ్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్రంలోని 33 జిల్లాల యువజన మరియు క్రీడా శాఖ అధికారులతో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి లినిర్వహించిన ఉన్నత స్థాయి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి నుంచి జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్‌లి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలో క్రీడలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ మరియు మండల స్థాయిలో ఉన్న క్రీడా స్టేడియాలను, మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి క్రీడలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించి, వారిని జాతీయ, అంతర్జాతీయ మరియు ఒలింపిక్స్ స్థాయి వరకు తీసుకెళ్లే విధంగా ఒక లిప్రత్యేక కార్యాచరణ ప్రణాళికనులి రూపొందిస్తున్నట్లు చైర్మన్ ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్రంలో క్రీడల సమగ్ర అభివృద్ధికి కేవలం ప్రభుత్వమే కాకుండా ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు, క్రీడా పోషకులు, అధికారులు, ఎన్జీవోలు, వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు క్రీడలను ప్రోత్సహిస్తూ తమ వంతు సపోర్ట్ అందించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఏ. సురేష్ మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో క్రీడల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చైర్మన్ గారి ఆదేశాల ప్రకారం గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో యువత వివిధ రకాల ప్రలోభాలకు, వ్యసనాలకు లోనుకాకుండా ఉండేందుకే గ్రామీణ స్థాయిలో క్రీడలను పెద్దపీట వేసి ప్రోత్సహించడం జరుగుతుందని క్రీడాధికారి తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అద్భుతమైన అవకాశాన్ని, వసతులను సద్వినియోగం చేసుకొని క్రీడారంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సురేష్ ఆకాంక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో క్రీడా శాఖ సిబ్బంది, జిల్లా క్రీడా విభాగాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో విద్యాశాఖలో 202627 విద్యా సంవత్సరంలో ఎలాంటి అక్రమ డిప్యూషన్లకు, అవకతవకలకు తావు లేకుండా చూడాలని జిల్లా విద్యాధికారిని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవల శ్యాంసుందర్ అంబటి భూమేశ్వర్లు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహించవద్దని, ఇదివరకు ఏమైనా అక్రమంగా కొనసాగినట్లయితే వాటిని వెంటనే రద్దు చేయాలని , ఇకముందు కూడా అక్రమ దిపుటేషన్లను ప్రోత్సహించ కూడదని జిల్లా విద్యాధికారి నీ కోరడం జరిగింది. అక్రమ డిపుటేషన్స్ నీ టీఎస్ యుటిఎఫ్ సహించదన్నారు

## ఆర్జీ1లో తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు భారీ ఏర్పాట్లు

**జూన్ 2న గోదావరి కళా ప్రాంగణంలో వైభవంగా కార్యక్రమాలు**

**అధికారులతో ఆర్జీ1 జీఎండి. లలిత్ కుమార్ సమీక్ష**

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆర్జీ1 ఏరియాలో ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన వేడుకల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. జూన్ 2న జీఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో నిర్వహించే వేడుకలు తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు, యూనియన్ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, భద్రత తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలని స్పష్టం చేశారు. సాయంత్రం జరిగే ప్రధాన కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను సన్మానించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం జీఎం కార్యాలయంలో తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు, అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ, తెలంగాణ అధికారిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తర్వాత జీఎం కార్యాలయం నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో ఎస్‌వో టు జీఎం చంద్రశేఖర్, ఏసీఎంఓ డాక్టర్ అంబిక, ఏజెంట్లు చిలుక శ్రీనివాస్, ఎల్. రమేష్, ప్రాజెక్టు అధికారి రమేష్, ఏజీఎంలు అంజనేయులు, రాంమోహన్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సాయి ప్రసాద్, డీజీఎంలు వరప్రసాద్, జితేందర్ సింగ్, ధనలక్షి ్మ భాయ్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సంధ్యారాణికి ఘన సన్మానం

రామగిరి ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా నియమితులైన బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి నీ సెంటినరీ కాలనీ , కమాన్పూర్ పెరిక సంఘం నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పెరిక సంఘం నాయకులు సంధ్యారాణి కి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఆమె నాయకత్వంలో ఓబీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాసంధ్యారాణి మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఓబీసీ వర్గాల హక్కులు, సంక్షేమం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరింత చిత్తశుద్ధితో పనిచేస్తానని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం మరియు పార్టీ బలోపేతమే తన ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, రాష్ట్రంలో పార్టీ అభివృద్ధికి తన వంతు పాత్ర పోషిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెరక సంఘం జిల్లా అధ్యక్షులు దుండే మల్లేష్ , సెంటనరికాలనీ పేరక సంఘం అధ్యక్షులు ఉగ్గే కుమార్, జనరల్ సెక్రటరీ డి. రవీందర్, ట్రెజరర్ కందుల సదానందం, సంఘ నాయకులు లగిశెట్టి చంద్రమోళి, నరేడ్ల శ్రీనివాస్ ,బుద్దే ఉదయ్, కే భూమయ్య, నరేడ్ల రమేష్ ,ఉగ్గే నవీన్, బుద్దే కొమురయ్య, ముద్దస్వామి, అభిలాష్, మధు కుమార్, మీస రఘురాం, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలు సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలి

**యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు దూరంగా ఉంచి, సమాజానికి ఉపయోగపడే విధంగా నిర్వహించాలని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో పట్టణానికి చెందిన రంగు లోహిత విశ్వేశ్వర దంపతుల చిన్న కుమారుడు రిషికేశవ చారి పుట్టినరోజు సందర్భంగా కేంద్రంలోని పిల్లలకు పండ్లు, జ్యూస్, బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లోహిత మాట్లాడుతూ.. తమ కుమారుడి పుట్టినరోజును మానసిక వికలాంగుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఇంట్లో జరిగే పుట్టినరోజులు, ఇతర శుభకార్యాలను దివ్యాంగుల మధ్య నిర్వహించడం ద్వారా మంచి సందేశం సమాజానికి చేరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దివ్యాంగుల కేంద్రాలను సందర్శించి తమ వంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గాలపల్లి కుమార్, దేశెట్టి రమేష్, శ్రీనివాస్, కూకట్ల చంద్రకళ, కుటుంబ సభ్యులు రంగు రమాదేవి, ఉమారాణి, సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## కొండు రాజేశ్వర్ రావు నేత్రదానం మానవత్వానికి నిదర్శనం

**ఆదర్శంగా నిలిచిన కుటుంబ సభ్యులు**

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎఫ్‌సీఐ ఉద్యోగి కొండు రాజేశ్వర్ రావు(80) మరణానంతరం ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడం మానవత్వానికి నిదర్శనమని సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, కరీంనగర్ కార్పొరేటర్ తాటి ప్రభావతి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అన్నారు. కొండు రాజేశ్వర్ రావు !!వడదెబ్బతో బుధవారం మృతి చెందగా నేత్రదానం ద్వారా ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపాలని భావించి నేత్రదానం చేయడానికి ముందుకు రావడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. లింగమూర్తి సహకారంతో ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు, కరీంనగర్ కార్పొరేటర్ తాటి ప్రభావతి, సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ వడదెబ్బతో మృతి చెందిన రాజేశ్వర్ రావు కళ్లను దానం చేయడం ద్వారా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం కల్పించారని అభినందించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే విధంగా కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయం గొప్పదని అన్నారు. రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యుల సేవాభావం సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బీరుకూరి దత్తు ప్రసాద్ రావు, సదాశయ సభ్యులు రాజ మహేందర్ రెడ్డి, కుటుంబ సభ్యులు కొండు రవీందర్ రావు, పల్లె అమర, తాటి ప్రభావతి, ఉమ, జయశ్రీశ్రీనివాసరావు, రాధరాజేందర్, మాజీ జెడ్పీటిసి గంట వెంకటరమణ రెడ్డి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట చంద్రయ్య, ఉపసర్పంచ్ బాద్రపు ప్రవళికప్రశాంత్,!! !!బీజేపీ మండల అధ్యక్షుడు కొండు లక్ష ్మణ్, కొండు అంజన్న, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, వార్డు సభ్యులు కెక్కర్ల ఉషఅశోక్, పబ్బ స్రవంతివెంకటేష్, కలవేన రవి, జక్కుల పద్మచందన్, బత్తుల రాజమణి రమేష్, అల్లి రమేష్, బత్తిని ప్రశాంత్, పున్నం మనీ తేజ, జక్కుల దామోదర్ రావు, కొవ్వూరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిగ్రాని సమితి సమావేశము నిర్వహించడం జరిగినది. సమావేశంలో భాగంగా మండల వ్యవసాయ అధికారిని మమత రైతులకు పలు సూచనలు చేయడం జరిగినది. రైతులు వరి కొయ్య కాలు, మొక్కజొన్న, ఇతర పంట అవశేషాలు కాల్చకుండా భూమిలోనే కలియదున్నాలని తెలిపారు. ఒకవేళ కాల్చితే పర్యావరణ కాలుష్యము, నేల కాలుష్యం, నేల సారం క్షీ న్నిచి పంట ఎదుగుదల, పంట దిగుబడి తగ్గిపోతుంది. నేలలోని మిత్ర జీవులు వానపాములు చనిపోవటం వలన నేల గుల్లబారటం తగ్గుతుంది అని వివరించారు. ఒకవేళ పంట అవశేషాలు కాల్చితే జరిమానా విధించటం జరుగుతుందని తెలిపారు. సహజ సిద్ధమైన పద్ధతులతో వ్యవసాయము చేయాలని రైతులకు అవగాహన చేశారు. వానాకాలం సమాయత్తం గురించి విత్తన ఎంపిక, విత్తన శుద్ధి, లైసెన్స్ డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు పొందాలని తెలిపారు. పంట పూర్తికాలం రసీదు జాగ్రత్తగా ఉంచుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోని వారు త్వరగా నెలచివరలోపు ఆన్లైన్ నమోదు చేసుకోగలరు అని తెలిపారు. వరి సన్నరకాల గూర్చి వివరించారు. పంట వైవిధ్యకరణలో ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని సూచించారు. సమావేశంలో భాగంగా గ్రామ సర్పంచ్ పి.శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎం. సమత, గ్రామ సెక్రటరీ, వార్డ్ సభ్యులు, నిగ్రాని సమితి మెంబెర్స్, ఎ ఇ ఒ సంపత్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు, అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదలను అందించి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు, అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ,రాష్ట్రం సుభిక్షంగా ఉండి, రైతులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనారెడ్డి ఏఈఓ గుండి హరి హరినాథ్, టెంపుల్ సూపరింటెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తోపాటు ఆలయ అధికారులు అర్చకులు పాల్గొన్నారు,

## పంట వ్యర్థాల దహనంతో పర్యావరణానికి ముప్పు

బయ్యారం,మే27,ప్రభాతవార్త:

బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫయాజ్, కాచనపల్లిలో ఏఈవో అఖిల్, కొత్తగూడెంలో ఎఈవో తేజస్విల ఆధ్వర్యంలో సర్పంచ్ కొర్సా సుమలతతో కలిసి రైతులకు వరి మిగులు అవశేషాల దహనం, పంటల వైవిధ్యీకరణ, నానో యూరియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో రైతులకు పంట అవశేషాలు కాల్చడం వలన కలిగే నష్టాలు, పంటల వైవిధ్యీకరణ, నానో యూరియా వాడకం వలన ఎరువుల ఖర్చు తగ్గడం, దిగుబడులు మెరుగుపడే అంశాలపై పూర్తిగా అవగాహన కల్పించారు. రైతులు శాస్త్రీయ, పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులు అనుసరించాలని సూచించారు.

## లైంగిక వేధింపులకు పాల్పడితే పోష్ యాక్ట్ కు ఫిర్యాదు చేయాలి

మల్యాల/ ప్రభాతవార్త




మహిళా ఉద్యోగులు స్వేచ్ఛగా పని చేసుకోవాలని, లైంగిక వేధింపులకు గురైనట్లయితే వెంటనే పోష్ యాక్ట్ 2013 కి ఫిర్యాదు చేయాలని, దీంతో వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మల్యాల తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు, ప్రత్యేకించి ఏర్పాటుచేసిన ఈ చట్టంపై అవగాహన కలిగి మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, బుధవారం మల్యాల మండల కేంద్రంలోని ఉషోదయ సమాఖ్య భవనంలో మహిళలకు పోష్ యాక్ట్ పై అవగాహన కల్పించారు, సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ మహిళ ఉద్యోగులు ఉన్న కార్యాలయంలో లోకల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురైనవారు 30 రోజుల్లో ఫిర్యాదు చేస్తే 90 రోజులలో కేసు చేదిస్తారని తెలిపారు, కార్యక్రమంలో ఏపీడీపీఓ అరవింద్, ఏపీఎం దేవరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పవిత్ర ,శారదా, జానకి, సుధారాణి, సుభద్ర ,ఉమ, డిఎంసి కొండయ్య బి ఆర్ బి సిబ్బంది గంగాధర్, రాజేశం, శ్రీవాణి, శారద తోపాటు మండల సమాఖ్య కమిటీ సిబ్బంది పాల్గొన్నారు,

## మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించి కోటీశ్వరులు కావాలి

మల్యాల /ప్రభాతవార్త




మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించి కోటీశ్వరులు కావాలనే ప్రభుత్వ ఆకాంక్షను నెరవేర్చేలా మహిళలు లక్ష్యసాధనకు పాటుపడాలని జగిత్యాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్ అన్నారు, మహిళా వారోత్సవాల సందర్భంగా బుధవారం మల్యాల ఉషోదయ మండల సమాఖ్య జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ,ఇందిరా మహిళా శక్తి తో కోటి మందిని కోటీశ్వరులు చేసే లక్ష్యంగా ప్రభుత్వం పాటుపడుతుందని, బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి రుణాలు, రికవరీ ఎంటర్ప్రైజెస్, ఏర్పాటు తోపాటు స్కూల్ యూనిఫామ్ కుట్టుట, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ పెంపకం ఆర్టీసీకి అద్దె బస్సులు వంటి అనేక ఆదాయ మార్గాల ద్వారా మహిళా సంఘ సభ్యులు సమాఖ్యలు లాభాలు పొందాలని అన్నారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, ఏపిఎం దేవరాజ్ సీసీలు కృష్ణమోహన్, అశోక్, చిన్న మల్లయ్య ,గంగర్సాజ తోపాటు మండలంలోని గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

బయ్యారం,మే27,ప్రభాతవార్త:

బయ్యారం మండలంలోని కొత్తపేట గంధంపల్లి పంచాయతీ పరిధిలో బొడ్డుపల్లి వెంకటమ్మ(79)వడదెబ్బతో బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం తీవ్ర ఎండ, ఉక్కపోతకు తాళలేక సోమవారం రాత్రి వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతున్న వెంకటమ్మను కుటుంబ సభ్యులు మంగళవారం అత్యవసర చికిత్స నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృత్యువాత పడినట్లు మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు.

## మహిళలకు పోక్సో యాక్టుపై అవగాహన

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా మహిళలు పోక్సో యాక్టు-2013పై అవగాహన కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ, డీఆర్డీఏ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ మహిళలు పని చేసే చోట ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, ఎదుర్కొంటున్న సమస్యలు, చట్టాలపై, సమస్యలపై పని చేసే కమిటీల గురించి వివరించారు. సఖి సెంటర్ నుంచి లీగల్ కౌన్సిలర్ మాట్లాడుతూ సఖి సెంటర్ అందిస్తున్న సేవలు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, టోల్ ఫ్రీ నెంబర్ 181, చట్టాలపై వివరించిన అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి సిడిపిఓ మధురిమ ,ఏ సిడిపిఓ జ్యోతి ఎపిఎం రూప్సి మెప్మా డిఎంసి రేణుక, సఖి సెంటర్ నుంచి లీగల్ కౌన్సిలర్ శోభారాణి ,అంగన్వాడీ సూపర్వైజర్లు అరుణ, పారిజాతం, తిరుమల,మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులు మొక్కజొన్న పంటలను కాల్చవద్దు

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త



రైతులు మొక్కజొన్న పంటల అవశేషాలను కాల్చవద్దని మండల వ్యవసాయాధికారి గాజు శ్యామ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పంటల అవశేషాలను కాల్చడం వలన దూళి, పొగ, గాలి, కాలుష్యం, పెరుగుతుందన్నారు. మనుషులకు శ్వాస కోశ వ్యాదులు, సంభవించే అవకాశం ఉందన్నారు. వాతావరణ సమతౌల్యత దెబ్బతింటుందన్నారు. అవశేషాలను కాలనచడం వలన నేలలోని సూక్ష్మజీవులు పోషక పదార్థాలు నశించి నేల నిస్సారవంతం అవుతుందన్నారు. పంటల వ్యర్థాలను కాల్చడం పూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో నిషేదించబడిందన్నారు. పంట వ్యర్థాలను కాల్చితే పర్యావరణ పరిరక్షణ క్రింద జరిమాన విధించడం జరుగుతుందన్నారు. ఏఈవో రాజేష్, హనుమంత్, విజయ్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామి పనులను వేగవంతం చేయాలి

దుగ్గొండి, మే 27, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనులను వేగవంతం చేయాలని ఎంపిడివో డా.లెక్కల అరుంధతి అన్నారు. మండలంలోని గిర్నిబావి, మందపల్లి గ్రామంలో ఉపాధిహామి పథకం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. వలసలు నివారించి ఉపాధి కూలీలుగా పనులు చేయాలన్నారు. పని ప్రదేశాలను పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్, రవి, కూలీలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

నర్సంపేట, మే 27, ప్రభాతవార్త



వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఈస్ట్జోన్ డిసిపి అంకిత్కుమార్ అన్నారు. బుధవారం నర్సంపేట గ్రేన్ మార్కెట్, లక్నేపల్లి ఐకెపి సెంటర్లను సందర్శించి మొక్కజొన్న, వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి నర్సంపేట రవీందర్ రెడ్డి, ఎస్ఐలు శ్రీనివాస్, అరుణ్ పాల్గొన్నారు.

# మాదన్నపేట పాఠశాలలో విరిసిన రంగుల శోభ..

## చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ప్రభాకర్ రావు..

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు నేడు కొత్త శోభతో కళకళలాడుతున్నాయి. దీనికి కారణం ఆ ఊరి దాత గంగు ప్రభాకర్ రావు చూపిన మానవత్వమే. వెలిసిపోయిన గోడలతో నిరుత్సాహంగా కనిపిస్తున్న తరగతి గదులను చూసి చలించిపోయిన ప్రభాకర్ రావు, "బడి అంటే పిల్లలకు రెండో ఇల్లు. ఆ ఇల్లు అందంగా ఉంటేనే వారు సంతోషంగా చదువుతారు" అనే సంకల్పంతో తన సొంత ఖర్చులతో రెండు పాఠశాలలకు ఆకర్షణీయమైన రంగులు వేయించారు. నేడు చక్కని రంగులు, గోడలపై విద్యాస్ఫూర్తిని నింపే బొమ్మలతో పాఠశాలల రూపురేఖలే పూర్తిగా మారిపోయి, విద్యార్థుల ముఖాల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. అయితే ప్రభాకర్ రావు సేవలు ఇవాళ్టితో మొదలైనవి కావు. గతంలోనే ఆయన ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయల విలువ చేసే టేకు ఫర్నిచర్‌ను అందజేయడంతో పాటు, రెండు లక్షల రూపాయలతో సకల సౌకర్యాలతో కూడిన వేదికను నిర్మించి ఇచ్చారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలనే గొప్ప ఆలోచనతో 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులతో ఒక విద్యా వాలంటీర్‌ను కూడా నియమించారు. అంతేకాకుండా చదువుల్లో, ఆటల్లో ప్రతిభ కనబరిచే చిన్నారులను అనేక సందర్భాల్లో నగదు బహుమతులతో ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. "ప్రభాకర్ రావు లాంటి దాతలు సమాజానికి ఆదర్శప్రాయులు. ఆయన చలువ వల్లే మా ప్రభుత్వ బడి పిల్లలకు కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా వసతులు అందుతున్నాయి" అని గ్రామ సర్పంచ్ కత్తి రమేష్ ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కమ్మగాని రాంబాబు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లూరు వెంకన్న సైతం మాట్లాడుతూ, ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత ఖర్చుతో పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతున్న ప్రభాకర్ రావు సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో మరెందరో దాతలు ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. భావితరాల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న గంగు ప్రభాకర్ రావుపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



## అగ్ని ప్రమాదం నుంచి మామిడి తోటను కాపాడిన అగ్నిమాపక సిబ్బంది...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ భూములలో బుధవారం మధ్యాహ్నం గుర్తుతెలియని రైతులు కొయ్యకాళ్లను కాలుస్తున్న క్రమంలో అగ్ని ప్రమాదం సంభవించింది. కొయ్యకాళ్లు కాలుకుంటూ మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో సమీపంలోనే ఉన్న నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ కు చెందిన పది ఎకరాల మామిడి తోట వైపు మంటలు వ్యాపించాయి. వెంటనే మామిడి తోట రైతు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్ అప్రమత్తమై సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బందికి అందించడంతో తక్షణమే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలం చేరుకొని మంటలను అదుపు చేయడంతో 10 ఎకరాల మామిడి తోట అగ్ని ప్రమాద బారి నుండి రక్షి ంపబడింది. లేదంటే 10 ఎకరాల మామిడి తోట తో పాటు రెండు ఎకరాలలోని జామాయిల్ చెట్లు పలువురు రైతులకు చెందిన విద్యుత్ మోటార్ల వైర్లు అగ్ని ప్రమాదానికి గురయ్యేవి. ఈ సందర్భంగా మామిడి తోట రైతు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... పొలాలలోని కొయ్య కాళ్లను కాల్చవద్దని పదేపదే చెప్పున్నప్పటికీ రైతులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. తాను అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగానే తక్షణమే స్పందించి తన మామిడి తోటను అగ్ని ప్రమాద బారి నుండి కాపాడిన అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాస్, రాజవెంకటరెడ్డి, అరవింద్, మహేష్, శ్రీనివాస్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా రైతులు కొయ్య కాళ్లను కాలుస్తూ ఇతర రైతులకు ఇబ్బందులు కలిగిస్తున్న దృష్ట్యా గ్రామపంచాయతీలలో అందుబాటులో ఉన్న వాటర్ ట్యాంకర్లను నీటితో సిద్ధంగా ఉంచుకునేలా గ్రామపంచాయతీ పాలకవర్గాలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. అనుకోని అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ట్యాంకర్ల నీటితో కొంతమేరకు అగ్ని ప్రమాదాలను అదుపులోకి తీసుకువచ్చే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.




## నిరాశ్రయులను ఆదుకుంటాం

### ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యం

### బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

అకాల వర్షాలు, ఈదురు గాలులతో ఇండ్లు, షెడ్లు కూలి నిరాశ్రయులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. బెజ్జంకి, గన్నేరువరం మండలాల్లో అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల దెబ్బతిన్న గ్రామాలను ఆయన మంగళవారం సందర్శించి బాధితులను పరామర్శించారు. వడగళ్ల వాన, ఈదురు గాలుల బీభత్సవానికి బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పై కప్పు కొట్టుకు పోయింది. దీంతో ఆ పాఠశాలలోని బల్లలపై ఉంచి పుస్తకాలు, బుక్కులు పూర్తి తడిచి ముద్దయ్యాయి. అలాగే గ్రామంలోని పలు రేకుల షెడ్లు కొట్టుకుపోయాయి. హైస్కూల్ ను సందర్శించి పరిస్థితి ప్రత్యక్షంగా చూసిన ఎమ్మెల్యే ఆ పాఠశాల హెడ్మాస్టర్ తో ఫోన్లో మాట్లాడారు. విషయం తెలిసి కూడా పాఠశాలను సందర్శించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రకృతి ప్రకోపానికి గురికావల్సి వచ్చినప్పుడు నష్టపోవడం జరుగుతుందని, ప్రభుత్వపరంగా అందరికీ అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. అలాగే హైస్కూల్ పైకప్పు మరమ్మత్తులు చేపడతామని చెప్పారు. గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామంలో చెట్లు విరిగి యాళ్ల మల్లవ్వ అనే మహిళ గాయపడగా, స ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి వైద్య సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గన్నేరువరం తహసీల్దార్ తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు అలువాల కోటి, కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, కల్లెపల్లి, పారువెల్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు ఆర్. రవీందర్, ఈ. రాజయ్య తదితరులు ఉన్నారు.

**కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

గన్నేరువరం మండలం మాదాపూర్ లోని ఐకేపీ మక్కల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యల గురించి పైఅధికారులతో మాట్లాడి మక్కలని వెంటనే కొనుగోలు చేసి గోదాములకు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తోపాటు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి లో గ్రంథాలయ ఏర్పాటుకు వినతి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ జమ్మికుంటకు విచ్చేసిన సందర్భంగా కొత్తపల్లి గ్రామంలో నూతన గ్రంథాలయం ఏర్పాటు



చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువత విద్యార్థులు మాట్లాడుతూ కొత్తపల్లిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తే విద్యార్థులకు పోటీ పరీక్షల సిద్ధతకు, చదువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత యువతకు జ్ఞాన వికాసం కలిగించే విధంగా గ్రంథాలయం ఎంతో అవసరమని పేర్కొన్నారు. వినతి పత్రాన్ని స్వీకరించిన చైర్మన్ రియాజ్ మాట్లాడుతూ మూడు నెలల వ్యవధిలో కొత్తపల్లిలో నూతన గ్రంథాలయ ఏర్పాటుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.

## డైరెక్టర్ గా ఎంతోమందికి ఉపాధిని అందించారు.

### ఎస్బిఐ ఆర్ యం లు,వెంకటేష్ పద్మావతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ) రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూషన్ (ఆర్సెటి) స్వతంత్ర సంస్థని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు విభాగాల్లో శిక్షణను అందించిందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్లు వెంకటేష్. పద్మ తెలిపారు. ఈ సంస్థలో రెసిడెన్షియల్ శిక్షణను అందించడం ద్వారా చాలామంది శిక్షణ పొందిన అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఇలాంటి సంస్థకు నాలుగేళ్లుగా డైరెక్టర్ పదవిలో ఉండి సేవలందించి పదవి విరమణ పొందుతున్న దేదావత్ సంపత్ ను అభినందించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు బాధ పడకుండా, భవిష్యత్తులో తమ కుటుంబానికి సమయాన్ని కేటాయించి ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్లు శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, సంస్థ ఉద్యోగులు స్వప్న, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, అజయ్, సిబ్బంది పాల డైరెక్టర్ గా ఎంతోమందికి ఉపాధిని అందించారుస్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బిఐ) రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇన్స్టిట్యూషన్ (ఆర్సెటి) స్వతంత్ర సంస్థని, దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు విభాగాల్లో శిక్షణను అందించిందని ఎస్బిఐ రీజినల్ మేనేజర్లు వెంకటేష్. పద్మావతి తెలిపారు. ఈ సంస్థలో రెసిడెన్షియల్ శిక్షణను అందించడం ద్వారా చాలామంది శిక్షణ పొందిన అనంతరం బ్యాంకుల ద్వారా రుణాలు పొంది ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఇలాంటి సంస్థకు నాలుగేళ్లుగా డైరెక్టర్ పదవిలో ఉండి సేవలందించి పదవి విరమణ పొందుతున్న దేదావత్ సంపత్ ను అభినందించారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు బాధ పడకుండా, భవిష్యత్తులో తమ కుటుంబానికి సమయాన్ని కేటాయించి ఆనందంగా గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్లు శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి, సంస్థ ఉద్యోగులు స్వప్న, విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, అజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

